ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 12 అక్టోబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

## పీఎన్‌బీ పండుగ ఆఫర్..
## తక్కువ వడ్డీకే కారు లోన్

పండుగ సీజన్ సందర్భంగా కార్లు కొనేవారి కోసం పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) తక్కువ వడ్డీకే రుణాలివ్వ నున్నట్లు ప్రకటించింది. ఏడాదికి కేవలం 7.85 శాతం నుంచి ప్రారంభమయ్యే కార్ లోన్ ఆఫర్ చేస్తూ బ్యాంకు వెల్లడించింది. దీంతో ఈ రేటు ప్రభుత్వ రంగ బ్యాంకులలోనే అత్యంత తక్కువ వడ్డీగా నిలిచింది. ఈ ఆఫర్ అక్టోబర్–డిసెంబర్ మధ్య మాత్రమే చెల్లుబాటు అవుతుందని బ్యాంకు తెలిపింది. అంతేకాకుండా కస్టమర్లకు సున్నా ప్రాసెసింగ్ ఫీజు, ఫ్లోటింగ్–రేటు రుణాలపై ముందస్తు చెల్లింపు లేదా ఫోర్‌క్లోజర్ ఛార్జీల మినహాయింపు, ఎక్కువ కాలం సౌకర్యంగా చెల్లించేలా ఏడేళ్ల వరకు ఈఎంఐ ఆప్షన్ ఉంటుందని బ్యాంకు పేర్కొంది.

# కోటాపై ముందుకే!

- స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై సర్కారు నిర్ణయం
- హైకోర్టు స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించనున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఉన్నత న్యాయస్థానం తీర్పు క్షుణ్ణంగా పరిశీలన
- సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, న్యాయ నిపుణుల విస్తృత చర్చలు
- రేపు స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయం
- రిజర్వేషన్లపై కసరత్తు, బిల్లుల పెండింగ్ సహా అన్ని విషయాలు వివరించాలన్న సీఎం
- త్వరలో జరిగే కేబినెట్ భేటీ ఎజెండాలో బీసీ రిజర్వేషన్లు
- సుప్రీంలో ఎలాంటి తీర్పు వస్తే ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించే చాన్స్



హైదరాబాద్

బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలకు సంబంధించిన జీవోలు 9, 41, 42లను నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్న ఈ అంశంపై సోమవారం సర్వోన్నత న్యాయస్థానంలో పిటి షన్ వేయనుంది. హైకోర్టు తీర్పు దరిమిలా తదుపరి కార్యాచరణపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, మంత్రులు, న్యాయ నిపుణులు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు అన్ని కోణాల్లో చర్చించాక సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలుకే ప్రభుత్వం మొగ్గుచూపుతున్నట్లు అధికారవర్గాల సమాచారం. ఎట్టి పరిస్థితుల్లోనూ దేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కేలా చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉన్నట్లు ఆ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ సంక్షేమశాఖ ఇచ్చిన జీవో నంబర్ 9తో పాటు దాని ఆధారంగా గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌లలో రిజర్వేషన్ల ఖరారుపై పంచాయతీరాజ్ శాఖ జారీ చేసిన జీవోలు 41, 42ల అమలుపై హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఈ నెల 9 నుంచి అయిదు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ స్థానాల్లో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల - మిగతా2లో



## అన్నదాతకు అభయం

- ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన, తృణధాన్యాల మిషన్ ప్రారంభం
- ఆహార దిగుమతులు తగ్గించుకోవాలి, ఎగుమతులు పెంచుకోవాలి
- వికసిత్ భారత్ సాధనలో రైతన్నలదే కీలకపాత్ర
- ప్రజలకు ప్రొటీన్ భద్రత కోసం తృణధాన్యాల సాగును పెంచాలి
- ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు
- పలు వ్యవసాయ ప్రాజెక్టులు ప్రారంభం.. మరికొన్నింటికి శంకుస్థాపన



- వచ్చే ఏడాది నుంచి అమలు.. కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక
- ఈ ఫ్రేమ్‌వర్క్‌ను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) సిద్ధం
- ప్రస్తుతం 18 వేలకుగాపైగా సీబీఎస్ఈ పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి ఏఐని ఒక నైపుణ్య కోర్సుగా అందిస్తున్నారు

## అక్టోబర్ చివరినాటికి 'ప్రాణహిత' కొత్త డీపీఆర్



- సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన సాగునీటి ప్రాజెక్టుల భూములను గుర్తించాలి
- తమ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుకు, ఆల్మట్టి ఎత్తు పెంపునకు పూర్తిగా వ్యతిరేకం
- బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పదే పదే బద్నాం చేస్తున్నాడు



## ఐకానిక్‌గా టీ స్క్వేర్

ఆ కట్టడంపై అంతర్జాతీయస్థాయి డిజిటల్ ఎలివేషన్
24 గంటలూ సందర్శకుల్ని ఆకర్షించాలి
నవంబరులోగా పనులు ప్రారంభించాలి : సీఎం


హైదరాబాద్

రాయదుర్గంలో నిర్మించతలపెట్టిన టీస్క్వేర్‌ను ఐకానిక్‌గా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నవంబరు నెలాఖరునాటికి పనులు ప్రారంభించాలని సూచించారు. రాష్ట్రంలోని విద్యార్థులు, ఉద్యోగులు, కార్మిక బలగానికి కృత్రిమ మేధరి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఏఐ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఏఐహబ్ తాత్కాలిక వసతి కోసం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో భవనాలు పరిశీలించాలన్నారు. ఈ హబ్ కోసం ప్రపంచ ప్రసిద్ధి - మిగతా2లో

# 'ఇందిరమ్మ'కు ఏఐ అండ

- ఇళ్ల నిధులు దారి మళ్లకుండా గృహ నిర్మాణ శాఖ జాగ్రత్తలు
- సాంకేతిక లోపాలను గుర్తించేలా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్
- ఇందిరమ్మ ఇళ్ల ఆర్థిక సాయం పంపిణీలో తీవ్ర గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే.
- ప్రస్తుతం ఇందిరమ్మ లబ్ధిదారులకు ఆర్థిక సాయాన్ని వారి ఆధార్ నంబర్ ఆధారంగా చెల్లిస్తున్నారు.
- ఆధార్ నంబర్ ఆధారంగా చెల్లింపు జరిగే సమయంలో లబ్ధిదారు పేరును పరిశీలించేలా ఏఐ టెక్నాలజీతో అప్‌డేట్ చేస్తున్నారు.




హైదరాబాద్

ఒకరి ఖాతాల్లోకి చేరాల్సిన ఇందిరమ్మ ఆర్థిక సాయం, మరొకరి ఖాతాల్లోకి చేరుతుండటాన్ని గృహ నిర్మాణ శాఖ తీవ్రంగా పరిగణించింది. ఈ పరిస్థితిని నివారించేందుకు ఏఐ ఆధారిత పరిజ్ఞానాన్ని వినియోగించాలని నిర్ణయించింది. బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానించే సమయంలో బ్యాంకర్లు చేసిన తప్పిదాల వల్ల ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల ఆర్థిక సాయం పంపిణీలో తీవ్ర గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే. ఇందిరమ్మ లబ్ధిదారుల ఆధార్ నంబర్ ఇతరుల బ్యాంకు ఖాతాలతో అనుసంధానం కావటంతో, ఇందిరమ్మ లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ కావాల్సిన మొత్తం ఇతరుల ఖాతాల్లోకి జమ అవుతున్న తీరును సాక్షి సోదాహరణంగా వెలుగులోకి తెచ్చింది. లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు అందటంతో గృహనిర్మాణ శాఖ దీనిపై దృష్టి సారించింది. పస్తుతం ఇందిరమ్మ లబ్ధిదారులకు ఆర్థిక సాయాన్ని వారి ఆధార్ నంబర్ ఆధారంగా చెల్లిస్తున్నారు. ఆ ఆధార్ నంబర్ ఏ బ్యాంకు ఖాతాతో అనుసంధానమై ఉందో ఆ బ్యాంకు ఖాతాలోకి ఆటోమేటిక్‌గా నిధులు జమ అవుతాయి. అలా జరిగేలా ప్రత్యేక సాంకేతిక వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ బ్యాంకు ఖాతాలతో ఆధార్ నంబర్‌ను అనుసంధానించే సమయంలో చాలా బ్యాంకుల్లో - మిగతా2లో

## మోదీని ట్రంప్ సన్నిహితుడిగా భావిస్తారు



- ప్రధాని మోదీతో అమెరికా రాయబారి భేటీ
- రక్షణ, వాణిజ్యం, సాంకేతికత వంటి ద్వైపాక్షిక అంశాలతోపాటు కీలక ఖనిజాల ప్రాముఖ్యతపైనా చర్చించాం
- గోర్ హయాంలో భారత్–అమెరికాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతమవుతుందని విశ్వాసం

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు ఏకం కావాలి

**అగ్రకుల నాయకులకు మింగుడు పడతలేదు**

**రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదు**

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ**

**సంస్థాన్ నారాయణపూర, అక్టోబర్ 11( ప్రభాత సూర్య):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల కేంద్రంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ పాల్గొని మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బీసీ నాయకులు తమ తమ పార్టీ జెండాలు పక్కన పెట్టాలని, అలాగే బీసీ మేధావులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ విద్యార్థి సంఘాల నాయకులు,బీసీ ఉద్యోగ సంఘాల నాయకులు, ఈ ఉద్యమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కొన్ని ఏళ్లుగా రాజ్యాన్ని ఏలుతున్నారు రాజ్యాధికారం పొందుతున్నారు పెత్తనం చెలాయిస్తున్నారు అయినా స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం ఇవ్వడంతో అగ్రకుల నాయకులకు కొంతమందికి మింగుడు పడతలేదు. ఈ రిజర్వేషన్లను అమలు పరచడంలో రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదు. ఎక్కడ మా చేతుల నుంచి రాజ్యాధికారం చేజారుతుందేమో అన్న దూరాలోచనతో కోర్టులకు ఎక్కడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యేలు మీరే, ఎంపీలు మీరే, ఎమ్మెల్సీ మీరే, జిల్లా చైర్పర్సన్లు అని ఉంటే అవి కూడా మీవే, ఇంకా ఎన్నాళ్లు ఈ రాజకీయ కుట్రలు ఇంకా ఎన్నాళ్లు మోసపూరిత మాటలు మాట్లాడుతారు. ఈ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లు ఆగేవా కోర్టులో కేసుకు ఉసుగులుపే వాళ్ళా మీకున్నది సవితి తల్లి ప్రేమే తప్ప నిజమైన ప్రేమ కాదు. ఊసరవెల్లి రంగులు మార్చినట్టు రాజకీయ రంగులు పులుముతున్నారు. ఆ మడుగు నుంచి ఈ మడుగు ఈ మడుగు నుంచి ఆ మడుగుకు కప్పలు దొరికినట్లు దుంకి రాజ్యాధికార కుట్రలు చేస్తున్నారు. ఈ చిన్న సర్పంచు వార్డ్ మెంబర్లకే ఇంత రాధాంతం కండ్లమంట ఉంటే రానున్న రోజుల్లో రేపటి తరానికి రాబోయే అధికార పీఠం బీసీలకు రాణిస్తారా.? 5 శాతం ఉన్నవాళ్లు 10 ప్రతిపాదన ప్రకారంగా 57 ఉన్న మేము ఇంకా ఎంత రిజర్వేషన్ అనుభవించాలి మీకంటూ మనస్సాక్షి ఉంటే చిత్తశుద్ధి ఉంటే 42 శాతానికి కట్టుబడి ఉండండి తక్షణమే రిజర్వేషన్ అమలు చేయండి. అంతేగాని కాదు కూడదు అంటే ప్రతి ఒక్క బీసీ బిడ్డ మరొక సర్వాయి పాపన్న, ఓ దొడ్డి కొమురయ్య,



చాకలి ఐలమ్మ,మరోజ్ వీరన్న,బెల్లి లలిత, అవ్వక తప్పదు అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల కార్యదర్శి ఉప్పరిగొని రాజు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తిపల్లి యాదయ్య, బీసీ సంక్షేమ సంఘం మహిళ మండల అధ్యక్షురాలు చరక సత్తమ్మ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తెలంగాణ బిక్షం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బైకన్ నరేందర్ యాదవ్, ఉప్పారగొని శేఖర్, కత్తుల కృష్ణయ్య, గణం హరి ప్రసాద్, తదితరులు బిసి ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి**

**చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు కదారి కల్పన యాదవ్**

**చౌటుప్పల్.అక్టోబర్ 11.ప్రభాత సూర్య :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు కదారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో శనివారం చౌటుప్పల మున్సిపల్ ముఖ్య నాయకుల, బూత్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశంను హెూటల్ హైవే 9 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ... త్వరలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ ఎవరితోటి ఎలాంటి పొత్తులు లేకుండా ఎంపీటీసీ, సర్పంచ్, కౌన్సిలర్ లకు జరిగే ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు. అదేవిధంగా పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. మోదీ సుస్థిర పాలనకు స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపికి జనం పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల విషయంలో హైకోర్టు స్టే విధించడంలో బీజేపీ పై దుమ్మెత్తి పోస్తున్న కాంగ్రెస్ శ్రేణుల తీరు మార్చుకోవాలని అన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షురాలు కదారి కల్పన మాట్లాడుతూ.. కవిత రెజిగ్నేషన్లప్రెస్ ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యాక్సెప్ట్ చేయడం లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణ గోని దీపిక, జిల్లా పార్టీ మాజీ కార్యదర్శి ఆలే చిరంజీవి, జిల్లా మాజీ కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, పుర మాజీ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్, కడవేరు పాండు, మున్సిపల్ మాజీ ప్రధాన కార్యదర్శి కదారి ఐలయ్య యాదవ్, సీనియర్ లీడర్లు చికూరి ప్రభాకర్, తూర్పునూరి నరసింహా, చీకూరి వెంకటేశం, పర్నే శ్రీనివాస్ రెడ్డి,బండారు మహేందర్ రెడ్డి,ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, ఊదరి రంగయ్య,ఉష్కాగులా నాగరాజు, వరగంటి భాను ప్రకాష్, బడుగు ధనుంజయ, మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండబోయిన వేణు, వంగాల రమాకాంత్, ప్రధాన కార్యదర్శులు తోకల సాయికుమార్, బుడ్డ సురేష్,



మున్సిపల్ కార్యవర్గ సభ్యులు బి.రాజశేఖర్ గౌడ్, మలిగే రవి, భూత్ అధ్యక్షులు ఇ. దామోదర్ రెడ్డి, సిలువేరు సురేష్, కద్దాలా శ్రీనివాస్, పాశం భరత్, కానుగు శేఖర్, దండం సత్తిరెడ్డి, గుండెబోయిన నరేష్, గజం ఆనంద్, చింతకింది సంపత్, మార్గం స్వామి, సూర్నీల హరికృష్ణ, కార్యకర్తలు అనంతరెడ్డి, దుర్గయ్య,పి. భాస్కర్, గణేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని పరిరక్షణ కోసం పోరాడాలి.

**విద్యార్థుల ఫీజ్ బకాయిలు వెంటనే చెల్లించాలి.**

**విద్యార్థులు సైన్స్ దృష్టదాన్ని పెంపొందించుకోవాలి.**

**విద్యార్థుల సమస్యలపై సమరశిలంగా పోరాడేది ఎస్ఎఫ్ఐ.**

**విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి.**

**ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి జయరాజు.**

**సంగారెడ్డి లో ఎస్ఎఫ్ఐ విద్యా,**

**వైజ్ఞానిక శిక్షణ తరగతులు ప్రారంభం.**

**ప్రభత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 11 :** ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు జయరాజు నేడు సంగారెడ్డి కేకే భవన్ లో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు జయరాజు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలపై సమర శిల పోరాటాలు చేస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెదలపై భారాలు వేస్తూ పెద్ద పెట్టుబడి దారులకు కోట్ల రూపాయల రాయితీ ఇస్తున్నదని విమర్శించారు. ఆ డబ్బులు లతో దేశ వ్యాప్తంగా ఉచింతగా విద్యా వైద్యం అందించ వచ్చని అన్నారు. బీజేపీ అధికారం లోకి వచ్చిన 11 ఏళ్ల లో





నిరుద్యోగం, పేదరికం, అవినీతి పెరిగిందని అన్నారు. రాజ్యాంగం, ప్రజల హక్కులు, ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతున్నదని అన్నారు.విద్యా వైద్యం, ఉద్యోగం కోసం పోరాటాలు చేయాలనీ అన్నారు. కేంద్రం విద్యాను కాషాయకరణ చెయ్యాలని చూస్తుందని అందుకే కేంద్రంపై పోరాటం చేయాలనీ పిలుపు నిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పీజు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు ఉద్యమాలు,పోరాటాలే కాకుండా అప్పుడప్పుడు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం కోసం జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు.విద్యార్థులు కేవలం





పాఠ్య పుస్తకాలు చదవడం మాత్రమే కాకుండా ఈ సమాజం పట్ల వారికి అవగాహన కల్పిస్తూ రాజకీయ నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ ఎప్పటికప్పుడు వారిని చైతన్య పరుస్తుందన్నారు. విద్యార్థులు రాజకీయాలతో పాటు ఈ సమాజం పట్ల అవగాహన కల్పించుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ ఈ సమాజంలో విద్యార్థి సమస్యల పైన కాకుండా స్వాతంత్రం,ప్రజాస్వామ్యం,సోషలిజం లక్ష్యంగా భావించి ముందుకు పోతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఎర్రోళ్ల మహేశ్,రాజేశ్ జిల్లా కమిటీ సభ్యులు, సతీష్ , సాక్షి, అర్జున్, శేఖర్,హరీష్, స్వరాజ్, సందీప్, రిషి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హత్నూర మండలంలో జోరుగా రేషన్ బియ్యం అక్రమ రవాణా

**సంపాదనే ధ్యేయంగా రేషన్ బియ్యం వ్యాపారం**

**రేషన్ బియ్యం దందా కి అడ్డాగా**


**గోవిందరాజు పల్లి, ఐటిఐ కాలనీ లు**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 11 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని దరిద్రరేఖకు దిగువన ఉన్న ప్రజలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది కాసులకు కక్కుర్తి పడి అమ్మేస్తున్నారు. గతంలో తెల్ల జొన్నల పేరుతో వ్యాపారం చేస్తూ కొంత మంది రేషన్ బియ్యాన్ని కొనేవారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టింది. అయితే గతంలో దొడ్డు బియ్యం కొని వ్యాపారం చేస్తూ డబ్బులు సంపాదిస్తూ వచ్చిన వారు నేడు వారి పంతను మార్చి ఉల్లిగడ్డ, అల్లం ఎల్లిగడ్డ, అమ్ముతూ గ్రామాలలో సంచరిస్తూ రేషన్ బియ్యాన్ని కొంటూ రైస్ మిల్లుల్లో అధిక రేటుకు అమ్ముతూ దానర్జన చేస్తున్నారు. గతంలో స్థానికంగానే చాలా రైస్ మిల్లుల్లో దొడ్డు బియ్యాన్ని కొని సన్నబియంగా మార్చి రైస్ మిల్లర్లు తన వ్యాపారాన్ని కొనసాగించేవారు. ప్రభుత్వం సన్న బియ్యం చట్టాన్ని తీసుకొచ్చి ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు కడుపు నింపాలని చూస్తుంటే కొంత మందికేటుగాల్లు తమ స్వార్థం కోసం రేషన్ బియ్యాన్ని కొంటూ ఇతర రాష్ట్రాలకు అమ్మేస్తున్నారు. ఈ విషయం అధికారుల కళ్ళముందే జరుగుతున్న పట్టించుకోకపోవడంతొ అక్రమ వ్యాపారులు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. హత్నూర మండలంలోని గోవిందరాజు పల్లి, ఐటిఐ ముందు గల





కాలనీలో రోడ్డు మార్గంలో ఉన్న షట్టర్లలో కిరాయిలకు ఉంటూ రోజువారిగా కొని తెచ్చే రేషన్ బియ్యాన్ని ఒకేసారి పది హేను నుండి 20 క్వీంటాల్లా వరకు బియ్యాన్ని సేకరించి అటు జోగిపేటలోని ఓ రైస్ మిల్లులో అమ్ముతు వారి వ్యాపారాన్ని



మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. మరి వీరంతా ఎక్కడి వారు అని ఆరా తీస్తే భువనగిరి ప్రాంతం నుండి వలస వచ్చి ఆటోలలో జొన్నలమ్ముతాం తెల్ల జొన్నలమ్ముతామంటూ గ్రామాలలో వీధి వీధి తిరుగుతూ ఈ రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు. సేకరించిన బియ్యాన్ని రైస్ మిల్లులకుఅమ్ముతూ తమ లాభార్జన కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారం పై సంబందిత అధికారులు చర్యలు తీసుకొని పక్కదారి పడుతున్న రేషన్ బియ్యాన్ని అక్రమ వ్యాపారులు దోచుకోకుండా అడ్డుకోవాలని హత్నూర మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

## డివిజన్ కోఆర్డినేటర్ గా పెద్దగోని మౌనిక గౌడ్



**చౌటుప్పల్.అక్టోబర్ 11. ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరగనున్న ఉపఎన్నికకు బోరబండ డివిజన్ కోఆర్డినేటర్ గా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా ఇంచార్జ్ పెద్దగోని మౌనిక గౌడ్ ను యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీల్ అహ్మద్ నియమించినట్లు పెద్దగొని మౌనిక గౌడ్ పత్రికకి ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దగోని మౌనిక గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ఎన్.యస్. యు. ఐ యువజన కాంగ్రెస్ నాయకులు ఉప ఎన్నికల్లో సైనికులుగా పనిచేయాలని మౌనిక గౌడ్ తెలియజేశారు.తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయభాను చిబ్ కి, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీల్ అహ్మద్ కి, రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి కి, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ కి, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కి, మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి కి, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి కి, చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి లకు పెద్దగోని మౌనిక గౌడ్ ప్రతీక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నల్గొండలో రాధాకృష్ణ టైర్స్ షోరూం ప్రారంభం-

**మాదగాని శ్రీనివాస్ గౌడ్**



**నల్గొండ అక్టోబర్ 11 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణంలో నేషనల్ ఫంక్షనల్ ఎదురుగా దేవరకొండ రోడ్డులో గల శనివారం రాధాకృష్ణ కాంటినెంటల్ టైర్స్ షో రూమ్ ను మాద గాని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత జీవనశైలి విధానంలో మార్పులకు అనుగుణంగా కార్లు నడిపే వారి సంఖ్య ఎక్కువ అవుతున్న కొద్ది జాగ్రత్తలు కూడా అదే మేరకు కార్ల టైర్ల నాణ్యత,, వేగం నియంత్రణలో పట్టుత్వం, ఎక్కువ కాలపరిమితి, తక్కువగా అరగడం ఇలాంటివన్నీ కాంటినెంటల్ జర్మన్ కంపెనీ ఉత్పత్తికి సంబంధించిన టైర్లను నల్గొండ పట్టణానికి,, వివిధ గ్రామాలకు పరిచయం చేస్తున్నాము. కావున ఈ సువర్ణ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రజలు,, మరియు కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్జున్ గంగాల్, టెక్నికల్ సర్వీస్,, హరికృష్ణ రీజినల్ మేనేజర్,,నాగేందర్ రెడ్డి సేల్స్ మేనేజర్ తెలంగాణ,, హరి పిట్ శ్రీ వస్త్రావా మార్కెట్,, సముద్రాల వెంకటేష్ గౌడ్ పట్టణ పుర ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యాపారవేతలు, శ్రేయోభిలాషులు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రధానమంత్రి వీడియో కాన్ఫరెన్స్...





**చౌటుప్పల్.అక్టోబర్ 11. ప్రభాత సూర్య:** శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్ కార్యాలయములో ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ధన్య వ్యవసాయ పథకం పప్పు ధాన్యాల స్వాలంబన మిషన్ ప్రారంభ సందర్భంగా ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, గౌరవ సభ్యులు బాబు శ్రీకాంత్, చప్పిడి సంజీవరెడ్డి, రైతులు మార్కెట్ కార్యదర్శి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొని వీక్షించారు.

## సాయిబాబానగర్‌లో ఓం టైక్స్‌టైల్స్‌ను ఫోరూం ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్‌గౌడ్



గండిపేట : సూర్య ప్రతినిధి మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్‌లో ఓం టెక్స్‌టైల్స్ షోరూమ్‌ను మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్‌గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ధనుంజయ్, సరికొండ వెంకటేష్, సోమ శ్రీనివాస్ గుప్తా, కాళిదాస్, సురేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్, నోముల రాముయాదవ్, శ్రీరాం కాలనీ మాజీ కౌన్సిలర్ కంచె లక్ష్మినారాయణ, తెలంగాణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గోశిక యాదగిరి, తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ, కార్యవర్గ సభ్యుడు కాశి గారి యాదగిరి, మాధవరెడ్డి, గట్టయ్య, బాస శ్రీనివాస్, యంజాల మహేష్‌రాజ్, కొంపల్లి జగదీష్, బిర్రు రాధాకృష్ణ, దొంత రాజు, సిరిశాల నారాయణ, రెబ్బ ప్రవీణ్‌కుమార్, మునిగపాటి విష్ణు, అర్థం లక్ష్మినారాయణగుప్తా, అనంతయ్యగుప్తా, బండారి యాదగిరి, యంజాల శేఖర్,విడెం రమేష్, కాశి గారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 11 :** రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని కేవల కిషన్ భవనంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో రైతులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు పూర్తిగా వెనకబడ్డారని అన్నారు. రైతులు ప్రవేటులో అధిక వడ్డీకి అప్పులు చేసి పంటలు సాగు చేయాల్సి వస్తుందని అన్నారు. వానాకాలం సీజన్లో బ్యాంకుల ద్వారా రూ. 54,480 కోట్ల పంట రుణాలు పంపిణీ చేస్తామని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ ప్రకటించిందని, కానీ రూ. 44,438 కోట్లు రుణాలను మాత్రమే రైతులకు అందజేశారని అన్నారు. రుణమాఫీ పథకం వర్తించని రైతులకు మాత్రమే పంట రుణాలు అందజేసి, రుణమాఫీ పొందని రైతులకు మంజూరు చేయలేదని అన్నారు. రిజర్వుబ్యాంకు ఆదేశాల ప్రకారం 18 శాతం ఇవ్వాల్సిన పంట రుణాలు 10 శాతం మాత్రమే ఇస్తున్నారు. రుణ ప్రణాళికను ప్రకటించి బ్యాంకులు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయకపోవడం వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆగస్టు 25, 28 తేదీలలో కురిసిన భారీ వర్షాలు, వరదలతో 2.50 లక్షల ఎకరాల్లో పంట నష్టాలను ప్రభుత్వం అంచనా వేసి పరిహారం చెల్లించకపోవడం విడ్డూరమని అన్నారు. చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గంలోని దసలి రైతులపై ఫారెస్ట్ శాఖ దౌర్జన్యాలు ఆపాలని కోరారు. ధరణిలోని లోపాలను ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నప్పటికీ పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, కాలయాపనను నివారించి భూభారతి చట్టంలో సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం రైతాంగానికి ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందించాలని అన్నారు. క్వింటాల్ పత్తికి రూ.475, వరికి రూ.500, కందులుకు రూ.400, సోయాకు రూ.450, జొన్నలుకు రూ.400, మొక్కజొన్న రూ.330 బోనస్ ఇస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటనను అమలు చేయాలని అన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. కేంద్రం ఆయిల్ పామ్ పై దిగుమతి సుంకాలను 27.5 నుంచి 16.5 శాతానికి తగ్గించిందని అన్నారు. 2018 మార్చిలో దిగుమతి సుంకాలు దాదాపు 44శాతం ఉండడంతో దేశీయ రైతులకు గిట్టుబాటు రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని దిగుమతి సుంకాలను మళ్ళీ 44 శాతానికి పెంచాలని కోరారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ.25 రాజ్యాంగం రాష్ట్రాల హక్కుగా ఇచ్చిన సహకారాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుంటుందని అన్నారు. ఎఫ్పీఓ ద్వారా మొత్తం రైతాంగాన్ని కంపెనీలకు, బడా వ్యాపారులకు అప్పగించే విధంగా సహకార విధానాన్ని రూపొందించారని అన్నారు. సహకార రంగాన్ని కాపాడుకొని రైతుల ప్రయోజనాలు కాపాడుకునే విధంగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు కేంద్ర ప్రభుత్వ విధానాల వలన భవిష్యత్తులో ఉండవని, వ్యాపారులకే రైతులు పత్తిని అమ్మాలలని, కనీస మద్దతు ధర కంటే



వ్యాపారులు తక్కువ ధర చెల్లిస్తే ఆ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూడ్చడానికి ఎంఎస్పీలో గరిష్టంగా 15 శాతాన్ని కేంద్రం చెల్లిస్తుందని, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%జజ×%) పత్తి కొనుగోలు నుండి తప్పుకుంటుందని అన్నారు. పత్తి ధరల వ్యత్యాస చెల్లింపుల పథకం (పీడీపీఎస్) రైతులకు నష్టదాయకమని అన్నారు. పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాలను రద్దు చేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశీయ మార్కెట్లో పత్తి ధర పతనం అవుతుందని అన్నారు. రైతులు మరిన్ని కష్టాలు, అప్పుల పాలవుతారని తెలిపారు. సి2ం50 శాతం కన్నా రూ.2,365 తక్కువగా కనీస మద్దతు ధర రూ.7,710 ఉందని అన్నారు. రైతుల ఆత్మహత్యల్లో పత్తి రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. రైతులు పండించిన పత్తి గిట్టుబాటు ధర లేక అప్పుల పాలు అవుతున్నారని అన్నారు. ఆత్మహత్యలు చేసుకోవడం నిత్యం చూస్తున్నామని అన్నారు. దిగుమతి సుంకం ఎత్తివేస్తూ కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ప్రమాదకరమని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కే రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బి నర్సింహ రెడ్డి, పి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఫౌండేషన్ ఆద్వర్యం లో కుట్టు మిషన్ల పంపిణీ

మహిళా సాదికారత పెంపొందించుకోవాలి

కాళోజీ గ్రంధాలయ అధ్యక్షులు ఆందోజు నాగభూషణము



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 11( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో అభయ ఫౌండేషన్ ఆద్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం కాళోజీ గ్రంధాలయ ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగింది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాలచందర్ స్వామీజీ వారి సహకారంతో మహిళలకు సబ్సిడీ కింద 3500/- రూపాయలకుఒక్కరికీ చొప్పున 28 మంది మహిళలకు విద్య కుట్టు మిషన్ పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజాకవి కాళోజీ గ్రంధాలయ అధ్యక్షులు అందోజు నాగభూషణము మాట్లాడుతూ మహిళలు కుట్టు మిషన్ నేర్చుకుని మంచి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆర్దికంగా స్థిరపడాలని కోరారు. అంతే కాకుండా మహిళలకి ప్రేమ ,సహనం త్యాగం అనేమూడు గుణాలు కలిగి ఉంటారని, వారు ఆర్దికంగా,రాజకీయంగా,సాంఘీకంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాదించినట్లు అవుతుందని అన్నారు . ఈ సందర్బంగా శిక్షకురాలు పద్మ మాట్లాడుతూ గ్రంథాలయ ప్రాంగణం లో కుట్టు శిక్షణ కు అనుమతి ఇచ్చినందుకు గ్రంధాలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ ప్రధాన కార్యదర్శి లోడే నరేష్ ,కోశాధికారి, లోడే యాదయ్య, గౌరవ సలహాదారులు బొంగు బుచ్చయ్య, ఉపాధ్యక్షులు ఎదటి తిరుమలేశ, గడ్డం యాదయ్య, ఎం.డి హైమద్ ,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యథా విధిగా ప్రజావాణి కార్యక్రమంలి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 11 :** వివిధ సమస్యలపై ప్రజలు తమ అర్జీలు, ఫిర్యాదులు సమర్పించుకునే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీన యథావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, నేడు ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని ప్రజలంతా ఈ విషయాన్ని గమనించి, తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతులు సంబంధిత అధికారులకు అందజేయడానికి ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావచ్చుని కలెక్టర్ సూచించారు.

## జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు

నేరాలు నియంత్రించేందుకు సీసీ కెమెరాలు అమర్చుకోవాలి

గంజాయి సేవిస్తే ఉపేక్షించేది లేదు....

జగద్గిరిగుట్ట సిఐ వెంకటేశం



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11 (ప్రభాత సూర్య) :** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ వెంకటేశం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో వాహన తనిఖీల నిర్వహించారు. ఈ సందర్భంగా పాపి రెడ్డి నగర్, ప్రగతి నగర్ తదితర కాలనీలో పర్యటించి ఆయా కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులతో మాట్లాడారు.నేరాల నియంత్రణ కోసం కాలనీలలో సీసీ కెమెరాలు విధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గంజాయి సేవించడం వలన నష్టాలు, నేరాలు తదితర అంశాలపై కాలనీ సభ్యులకు అవగాహన కల్పించారు. నేరాలను నియంత్రించేందుకు సీసీ కెమెరాలు ప్రతి కాలనీలో అమర్చుకోవాలి నేరాలకు పాల్పడే వ్యక్తుల సమాచారాన్ని తక్షణమే తనకు అందజేయాలని ఈ సందర్భంగా సూచించారు. గంజాయి సేవించే వ్యక్తులు కటకటాల పాలు కాక తప్పదని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న తక్షణమే జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. ప్రతి కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను త్వరగా అరికట్టగలమని ఆయన తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శివాని, సత్యం, కానిస్టేబుల్ రమేష్, స్థానిక నేతలు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## బీసి రిజర్వేషన్ల కోసం బంద్

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ ఈ నెల 14న తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆయన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వారు తనకు తెలియజేశారని ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు.బీజేపీ నేతలను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హైకోర్టు స్టేకు నిరసనగా, అలాగే ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని నిరసిస్తూ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చామని అన్నారు. 22 బీసీ సంఘాలు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యే సమయంలో హైకోర్టు స్టే విధించడం సరికాదని ఆయన అభిప్రాయ పడ్డారు. తమ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కుంటున్నారని ఆయన విమర్శించారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో బీజేపీతో సహా అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. ఇది బీసీల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని ఆయన అన్నారు. వ్యవస్థల మీద, ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచడానికే ఈ బంద్ అని స్పష్టం చేశారు. బీసీలను చిన్నచూపు చూస్తున్నారని, అందుకే తమ సత్తా

## ఆపద్ధర్మ మున్సిపల్ చైర్మన్‌గా "తుమ్మల పాండురంగా రెడ్డి" అరాచకాలు





అమీన్‌పూర్ మున్సిపాలిటీలో రాజకీయ వివాదం
మున్సిపల్ మాజీ చైర్మన్, కమిషనర్‌పై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం
సొంత పబ్లిసిటీ కోసం దసర పండుగ హంగామాలు
పండుగ ఖర్చులను ప్రజల నుండి
వసూళ్ళు చేస్తున్నరని ఆరోపణలు
అమీన్‌పూర్ పేద మధ్య తరగతి ప్రజల
రక్తాన్ని జలగ లాగ పీల్చుతున్నారని ఆరోపణ
ఏ హెూదాలో పాండురంగారెడ్డి కమిషనర్
కార్యాలయంలో కూర్చుని బిల్డర్లతో సెటిల్మెంట్లు
మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి చేస్తున్న
"అరాచకాలపై" తీవ్ర స్థాయిలో ఆరోపణలు
మామూళ్ల మత్తులో కమిషనర్, మున్సిపల్ సిబ్బంది
అక్రమ భవనాలు, కమర్షియల్ కట్టడాలను నిలువ రించని వైనం
మాజీ చైర్మన్, కమిషనర్‌ల తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
ప్రభుత్వ వేతనాలు తీసుకుంటున్న కమిషనర్, ఒక ప్రైవేటు వ్యక్తికి
ఊడిగం చెయ్యడం ఏంటని ప్రశ్న

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 11** అమీన్‌పూర్ మున్సిపాలిటీ కాట సునీత రాజేష్ గౌడ్ పార్టీ కార్యాలయంలో, అమీన్‌పూర్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి చేస్తున్న అరాచకాలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాధితులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. సొంత పబ్లిసిటీ కోసం చేసిన దసర పండుగ హంగామాలకు ఖర్చు అయినటువంటి డబ్బులను మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి అమీన్పూర్ ప్రజలను బయపెట్టి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలా చేస్తే చూస్తు సహించబోమని బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. ఈ సంఘటన తొ సంగారెడ్డి జిల్లాలోని అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో రాజకీయ దుమారం చెలరేగింది. పదవీ కాలం ముగిసినప్పటికీ, మాజీ మున్సిపల్ చేస్తూ, మున్సిపల్ అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుని "ఆపద్ధర్మ మున్సిపల్ చైర్మన్‌గా" వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్‌కు వంత పాడుతూ, తన అధికారాలను కాలరాస్తూ, అమీన్‌పూర్ "పేద మధ్య తరగతి ప్రజల రక్తాన్ని పీల్చే జలగ లాగా" మారిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ప్రభుత్వ వేతనాలు తీసుకుంటున్న కమిషనర్, ఒక ప్రైవేటు వ్యక్తికి (మాజీ చైర్మన్)పనిచేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ వివాదానికి తాజా ఉదాహరణగా, అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని సాయి అంబిక కాలనీ హెచ్ఎండీఏ వెంచర్‌లో ఒక వ్యక్తి నిర్మించుకుంటున్న ఇంటి మెట్లను మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ సిబ్బందితో మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, కమిషనర్ సాయంతో నిర్ధాక్షిణ్యంగా కూల్చివేయించారని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు, అమీన్‌పూర్ మున్సిపాలిటీ కమిషనర్ జ్యోతిరెడ్డి, మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి చేస్తున్న "అరాచకాలపై" తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. "ఏ హెూదాలో పాండురంగారెడ్డి కమిషనర్ కార్యాలయంలో కూర్చుని బిల్డర్లతో, ఇళ్లు నిర్మించుకుంటున్న వారితో సెటిల్‌మెంట్లు చేస్తున్నారు?" అని ప్రశ్నించారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో ఎన్నో అక్రమ భవనాలు, కమర్షియల్ భవనాలు వెలుస్తున్నా, కమిషనర్ "మామూళ్ల మత్తులో తూగుతూ" అమాయక ప్రజలపై పెత్తనం చలాయిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు గడిల శ్రీకాంత్, బాల్ రెడ్డి, మాణిక్ యాదవ్, రాజేష్ గౌడ్, బాధితుడు ముఖేష్ తీవ్రంగా స్పందించారు. కమిషనర్‌పై, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. మాజీ చైర్మన్ బాధితులు చాలా మంది ఉన్నారని, వారితో కలిసి అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. బాధితులకు అండగా నిలిచిన గడిల శ్రీకాంత్, బాల్‌రెడ్డి, కాట సునీత రాజేష్ గౌడ్ , మణిక్ యాదవ్, మరియు ఇతర నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సంఘటన అమీన్‌పూర్ మున్సిపాలిటీలో రాజకీయ ఉద్రిక్తతలను పెంచింది. మాజీ చైర్మన్, కమిషనర్‌ల తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బీఆర్ఎస్ నేతల ఆందోళనలు, ఉన్నతాధికారుల జోక్యం ఈ వివాదాన్ని ఏ మలుపు తిప్పుతుందో వేచి చూడాలి.

## నిబంధనలకు విరుద్ధంగా టపాసుల తయారీ కేంద్రం

టపాసుల తయారీ కేంద్రాలపై

కఠిన చర్యలు తీసుకోవాలి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 11:** హత్నూర మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా గోదాములను ఏర్పాటు చేసి భారీ ఎత్తున టపాసులను నిల్వ చేస్తున్నట్టు తెలిసింది. అంతేకాకుండా, గుట్టుచప్పుడు కాకుండా వాహనాలలో ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. పేలుడు పదార్థాలు నిల్వ చేసే చోట అగ్ని ప్రమాదాలను నివారించడానికి భద్రతా సామాగ్రిని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. కాని నీళ్లు, ఇసుక, ఎయిర్ బాక్స్, అగ్నిమాపక గ్యాస్ సిలిండర్లు, సేఫ్టీ కిట్ వంటి ప్రమాద నివారణ చర్యలు చేపట్టడం లేదు. బాణసంచా తయారీదారులు ఎలాంటి సేఫ్టీ నిబంధనలను పాటించడం లేదు. బాణసంచా తయారీ, నిల్వ చేసే ప్రదేశాల్లో అగ్ని నిరోధక పరికరాలు తప్పనిసరిగా ఉండాలనె నిబంధన ఉన్న అవేమి ఇక్కడ పాటించడం లేదు. షెడ్ల నిర్మాణానికి ఉపయోగించే మెటీరియల్ కనీసం రెండు గంటల పాటు అగ్నిని నిరోధించగలగాలి. షెడ్ల నుంచి బయటకు వెళ్ళేందుకు ఏర్పాటు చేసిన గుమ్మాలు కనీసం 100 సెంటీమీటర్ల వెడల్పు మరియు 200 సెంటీమీటర్ల ఎత్తు కలిగి ఉండాలి. ఆటోమెటిక్ వెంటిలేషన్ సిస్టం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. నిబంధనల ఉల్లంఘన మరియు కార్మికుల భద్రత అయితే, ఈ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా, ఎలాంటి రక్షణ కల్పించకుండా గోదాములలో చిన్నపిల్లలు మరియు మహిళలతో పనులు చేయిస్తున్నారు. ఇది కార్మికుల భద్రతకు తీవ్రమైన ముప్పును కలిగిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నిబంధనలు పాటించకుండా బాణసంచా నిల్వ కేంద్రాలను కొనసాగిస్తున్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ అక్రమ కార్యకలాపాలు ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ప్రమాదకరంగా మారకముందే తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జిల్లా అధ్యక్షులు నియామకం కోసం ఏఐసీసీ ప్రక్రియ ప్రారంభం

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా అంజలి నిమ్బల్కర్ నియామకం



**కూకట్ పల్లి, అక్టోబర్ 11 (ప్రభాత సూర్య) :**తెలంగాణ రాష్ట్రంలో జిల్లా అధ్యక్షులు నియామకం కోసం ఏఐసీసీ ప్రక్రియ ప్రారంభించింది. ఈ మేరకు పార్టీ అధినాయకత్వం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా అంజలి నిమ్బల్కర్ ను నియమించింది. అంజలి అధ్యక్షతన శనివారం మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్‌లి హాజరయ్యారు. ఆశావహుల నుంచి అంజలి దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అభ్యర్థుల సీనియారిటీ, సిన్సియారిటీ నిజాయితీ మేరకు అర్హులైన వారిని జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. జిల్లా నాయకులతోను ఆమె ముఖాముఖి సమావేశం నిర్వహించారు.

## రేవంత్ పులి కాదు పిల్లి...

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... నల్లమల పిల్లి" అని ఆయన ఘాటుగా విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కృష్ణా, గోదావరి జలాలను తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ఇటీవల కర్ణాటకకు వెళ్లిన రేవంత్ రెడ్డి, అక్కడి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌తో ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు అంశంపై ఎందుకు మాట్లాడలేదని హరీశ్ రావు నిలదీశారు. "ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుతుందన్న కనీస సోయి రేవంత్ రెడ్డికి లేదు. సొంత పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక ప్రభుత్వంతో రాహుల్ గాంధీ ద్వారా ఒక్క ఫోన్ కూడా చేయించలేని స్థితిలో ఆయన ఉన్నారు" అని విమర్శించారు. ఢిల్లీకి బ్యాగులు మోయడమే కాకుండా, రాష్ట్ర బాగోగులను కూడా పట్టించుకోవాలని హితవు పలికారు.పొరుగు రాష్ట్రాల నీటి వినియోగంపై హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. "ఏపీ 463 టీఎంసీలు, కర్ణాటక 112 టీఎంసీలు, మహారాష్ట్ర 74 టీఎంసీల నీటిని ఆపుకుంటే మన పరిస్థితి ఏంటి? కింద గోదావరి, పైన కృష్ణా నీళ్లు వాళ్లు తీసుకుపోతే మన బతుకులు ఏం కావాలి?" అని ఆయన ప్రశ్నించారు.తరచూ తనను తాను 'నల్లమల బిడ్డ' అని చెప్పుకునే రేవంత్ రెడ్డి, నల్లమలను ఆనుకుని ప్రవహించే కృష్ణా నదికి, మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరుగుతుంటే ఎందుకు స్పందించడం లేదని హరీశ్ రావు మండిపడ్డారు. "నువ్వు నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా? పులి అయితే గర్జించేవాడివి. పిల్లివి, ఎలుకవు కాబట్టే మౌనంగా ఉన్నావు" అంటూ తీవ్ర పదజాలంతో విమర్శలు గుప్పించారు.

## సంపాదకీయం

# మత్తులో యువత చిత్తు

విచక్షణ జ్ఞానం గల మనిషిని మాదకద్రవ్యాలు మృగంగా మార్చేస్తూ, ప్రజా ఆరోగ్యానికి, శాంతి భద్రతలకు ప్రథమ శత్రువులుగా పరిణమించాయి. గంజాయి, హెరాయిన్, కొకైన్, మెఫీడ్రిన్ వంటి పదార్థాలు నిత్యం ఏదో ఓ చోట పట్టుబడుతూనే ఉన్నాయి. అదే సమయంలో ఎన్నో రెట్లు ఎక్కువ పరిమాణంలో మత్తు పదార్థాలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరి వినియోగ దారుల చెంతకు చేరుతున్నాయి. విదేశాల నుంచి భారత్‌లోకి చొరబాట్ల ద్వారా ప్రవేశిస్తున్న ఈమత్తు పదార్థాలకు తోడు, స్థానిక పరిశ్రమల్లో గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న డ్రగ్ తయారీ దందాలు దేశ భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారాయి. ఇటీవల హైదరాబాద్‌లోని చర్లపల్లి ప్రాంతంలో పోలీసుల దాడిలో కోట్ల రూపాయల విలువైన మెఫీడ్రిన్ మత్తుమందు, ముడిసరుకులు స్వాధీనం కావడం ఈ వ్యవస్థీకృత నేరాల విస్తృతిని సూచిస్తోంది. గుజరాత్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో కూడా ఇలాగే రూ.230 కోట్ల విలువైన డ్రగ్స్ ఉత్పత్తి సామగ్రి పట్టుబడింది. ఇవన్నీ ప్రాణాధార ఔషధాల ముసుగులో జరుగుతున్న నేర కార్యకలాపాలు. వీటిని సమూలంగా అరికట్టకపోతే దేశాన్ని అనారోగ్యం, అల్లకల్లోలం వైపు నెడతాయి. పాఠశాలల నుండి విశ్వవిద్యాలయాల వరకు, వృత్తి, సాంకేతిక విద్యాలయాల వరకు మత్తుమందుల ప్రభావం విస్తరిస్తోంది. యువతలో 'ఒత్తిడి' తగ్గించుకోవడం పేరుతో లేదా స్నేహితుల ప్రోత్సాహంతో డ్రగ్స్ వైపు అడుగులు వేస్తున్నారు. ఉన్నత విద్యావంతులు, డాక్టర్లు, ఇంజినీర్లు సైతం ఈ మాదక రక్కసి కబంధహస్తాల్లో చిక్కి విలవిల్లాడుతున్నారు. మత్తు అలవాటుతో మానసిక స్థైర్యం కోల్పోయి నేరాలకు పాల్పడడం, ఆత్మహత్యలు చేసుకోవడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. డ్రగ్స్ ట్రీట్మెంట్ క్లినిక్‌లకు వెళ్లేవారి సంఖ్య ఐదేండ్లలో పదమూడు వందల శాతం పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. ఇండోర్, ముంబై, చెన్నై, లక్నో వంటి నగరాల్లో ఈ మహమ్మారి విస్తరిస్తూ ఉంది. మన రాష్ట్రంలోనే మత్తు మార్కెట్ విలువ దాదాపు రూ.వెయ్యి కోట్లకు పైగా ఉందని అధికారులు చెబుతున్నారు. పట్టుబడుతున్న మత్తుమందులు మొత్తం వ్యాపారంలో పది శాతానికి కూడా చేరవు. స్థానికంగా ఉత్పత్తి అవుతున్న గంజాయి, లాటిన్ అమెరికా నుంచి చేరే హెరాయిన్, అలాగే ఔషధ కర్మాగారాల రూపంలో తయారవుతున్న రసాయన డ్రగ్స్ మార్కెట్లో సులభంగా లభ్యమవుతున్నాయి. ప్రస్తుతం నలభై నాలుగుకు పైగా రకాల మత్తు పదార్థాలు వినియోగంలో ఉన్నాయని అధికారుల అంచనా. ఇటీవల మహారాష్ట్ర పోలీసులు చర్లపల్లి పారిశ్రామికవాడలో రూ.పన్నెండు కోట్ల విలువైన మత్తు మందులు స్వాధీనం చేసుకోవడం, గత ఏడాది రూ.139 కోట్లు, ఈ ఏడాది జూలై వరకు రూ.68 కోట్ల విలువైన డ్రగ్స్ ఈగల్ అధికారులు పట్టుకోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. పట్టణాలు, నగరాల ప్రతి మూలలో గంజాయి మత్తులో తేలుతున్న యువతను చూడడం ఇప్పుడు సాధారణ దృశ్యమైంది. హైదరాబాద్‌లో ఖరీదైన హెరాయిన్, కొకైన్ డ్రగ్స్‌తో పార్టీలు నిర్వహించడం 'ఫ్యాషన్'గా మారింది. ముఠాలు మొదట ఉచితంగా సరఫరా చేసి, తరువాత ఆ వ్యక్తులను అమ్మకందారులుగా మార్చే వ్యూహం అవలంబిస్తున్నాయి. ప్రభుత్వం కట్టడి చర్యలు ఫలితాలనివ్వడం లేదు. అధికారుల కన్నుగప్పి వ్యాపారం విస్తరిస్తూనే ఉంది. 2023లో ఈగల్ అధికారులు 104.75 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకోగా, 2024లో అది 336.56గ్రాములుగా పెరిగింది. అలానే హెరాయిన్ విషయంలో కూడా ఇదే ధోరణి 2023లో 419 గ్రాములు, 2024లో 2,160.67 గ్రాములు పట్టుబడ్డాయి. నిన్నటికి నిన్న వ్యాసం రాస్తుండగానే హైదరాబాద్‌లో నిషేధిత ఎఫి డ్రీన్ మత్తు పదార్థాన్ని భారీగా తయారు చేసి విక్రయించేందుకు సిద్ధమైన ముఠాను తెలంగాణ ఈగల్ (ఎలిటీ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్ ఫోర్స్‌మెంట్) పట్టుకుంది. 220 కిలోల ఎఫీడ్రిన్ ను స్వాధీనం చేసుకుంది. దీని విలువ దాదాపు రూ. 72 కోట్ల విలువ అంతర్జాతీయ మార్కెట్లో ఉంటుందని తెలుస్తోంది. ఈ పరిస్థితులు,గణాంకాలు భయంకర దిశను చూపుతున్నాయి. ఇలా ఊడలు దిగిన డ్రగ్స్ విషవ్యాపారాన్ని నిర్మూలించాలంటే? కేంద్రం అన్ని రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాలి. దీనికి సంబంధించిన ముడి సరుకులు ఎక్కడినుంచి వస్తున్నాయి, ఏ ప్రాంతాల్లో మత్తు మందులను ఎలా తరలిస్తున్నారు? అనే అంశాలపై లోతుగా ఆరా తీయాలి. ఆ రవాణా వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేయాలి. దేశవ్యాప్తంగా అన్ని పారిశ్రామిక ల్యాబ్‌ల కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు గమనిస్తుండాలి. డ్రగ్స్ కేసులను పకడ్బందీగా దర్యాప్తు చేసేలా సిబ్బందికి తగిన శిక్షణ అందించాలి. దీని వెనుక అసలు సూత్రధారులను కటకటాల్లోకి నెట్టడం అత్యవసరం. వారికి వెంటనే కఠిన శిక్షలు పడాలంటే డ్రగ్స్ కేసుల విచారణ ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలి. నిర్లక్ష్యం వహిస్తే భావితరం ఇంకా బలహీనమై జాతి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుంది. పాఠశాలలు, కళాశాలలు, సమాజ సంస్థలు డ్రగ్ అవగాహన కార్యక్రమాలను తరచుగా నిర్వహించి యువతను మేలుకొలపాలి. ప్రభుత్వం కఠిన చట్టాలతో పాటు పునరావాస కేంద్రాల ద్వారా మత్తుకు బానిసలైన వారికి సహాయం చేయాలి. ఇదే సమయంలో సమాజం కూడా నిర్లక్ష్యంగా ఉండకూడదు. ప్రతి పౌరుడు ఈ సమస్యపై బాధ్యతగా స్పందిస్తేనే రేపటి తరాన్ని రక్షించగలం.

# న్యాయ వేదికపై ఓ మానవతా విప్లవం



డాక్టర్ రామ్ మనోహర్ లోహియా 1910 మార్చి 23న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఫైజాబాద్ జిల్లా, అక్బర్‌పూర్ గ్రామంలో జన్మించారు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ఆయన చిన్ననాటి నుంచే సమాజంలో ఉన్న అసమానతలు, పేద ప్రజల కష్టాలు, అన్యాయ పరిస్థితులు ఆయన మనసును కదిలించాయి. సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేయాలన్న సంకల్పం చిన్నతనంలోనే ఆయనలో బలపడింది. విద్యాభ్యాసంలో అసాధారణ ప్రతిభ కనబరచిన లోహియా, భారత రాజకీయ, ఆర్థిక వ్యవస్థలపై లోతైన అవగాహన పెంపొందించుకున్నారు. జర్మనీలో ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పూర్తి చేసి, యూరోపియన్ సామాజిక సిద్ధాంతాలపై విశేష పట్టు సాధించారు. అక్కడి సామాజిక, ఆర్థిక చైతన్య ఉద్య మాల నుంచి ఆయనకు స్ఫూర్తి లభించి, దేశానికి ఒక ప్రగతిశీల నాయకుడిగా అవతరించడానికి దారితీసింది. లోహియా గారి రాజకీయ ప్రవేశం భారత స్వాతంత్ర్య ఉద్యమం ద్వారానే ఆరంభమైంది. 1930–40ల మధ్య గాంధీ సత్యాగ్రహాలు, నిరసనలు, జైలు పోరాటాల్లో ఆయన చురుకుగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉద్యమకారుడిగా ఆయన చూపిన ధైర్యం, త్యాగం విశేషమైనవి. భారత యువతలో రాజకీయ చైతన్యాన్ని రగిలించడం, స్వాతంత్ర్యం కోసం వారిని ప్రేరేపించడం ఆయన ప్రధాన ధ్యేయంగా మారింది. విదేశాల్లో నేర్చుకున్న సామాజిక ఆర్థిక సిద్ధాంతాలను భారతీయ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేసి, పేదలు, రైతులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో కృషి చేశారు. స్వాతంత్ర్యం అనంతరం లోహియా గారు భారత రాజకీయ రంగంలో సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం, పేదల సంక్షేమం వంటి అంశాలను ముందుకు తెచ్చారు. నెహ్రూ ప్రభుత్వ విధానాలపై ఆయన గట్టి విమర్శలు చేశారు. ప్రజల సంక్షేమాన్ని కంటే ప్రభుత్వ వ్యవస్థల కేంద్రీకృత ఆలోచనలను ఆయన వ్యతిరేకించారు. సోషల్ ప్రోగ్రెసివ్ పార్టీ, తరువాత సోషలిస్ట్ పార్టీ స్థాపన ద్వారా రైతులు, కార్మికులు, వెనుకబడిన వర్గాలు, యువత హక్కుల పరిరక్షణకు గట్టి కదలికలు చేపట్టారు. లోహియా గారి నాయకత్వం సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలకు కొత్త దిశను చూపింది. లోహియా గారి రాజకీయ తత్వాలు ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం, యువత చైతన్యం, ఆర్థిక న్యాయం అనే నాలుగు మూలస్తంభాలపై నిలిచాయి. కుల, లింగ, ఆర్థిక భేదాలను నిర్మూలించి, సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించాలన్నది ఆయన ప్రధాన ధ్యేయం. ప్రజాస్వామ్యం కేవలం ఓటు హక్కులో కాకుండా, ప్రజల పాలనా హక్కులో ప్రతిబింబించాలన్నది ఆయన విశ్వాసం. ఆయన రైతు, కార్మికుల జీవితాలను లోతుగా అర్థం చేసుకుని, వారి సమస్యలకు తక్షణ పరిష్కార మార్గాలను సూచించారు. ప్రజల్లో రాజకీయ అవగాహన, సామాజిక బాధ్యత కలగాలన్న ఆలోచనతో జీవించారు. లోహియా గారి రాజకీయ జీవనంలో అనేక విశిష్ట ఘట్టాలు చోటుచేసుకున్నాయి. 1942–44 మధ్య స్వాతంత్ర్య పోరాటంలో బాంబే, లక్నో, అహ్మదాబాద్ ప్రాంతాల్లో యువత, రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించారు. 1948–49లో సోషల్ యూత్ ఆర్గనైజేషన్‌ను స్థాపించి, యువతలో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని పెంపొందించారు. 1952–67 మధ్య లఖ్నో, బీహార్ ప్రాంతాల ప్రజాప్రతినిధిగా పార్లమెంట్‌లో పనిచేసి, పేదల, రైతుల, కార్మికుల హక్కుల రక్షణకు సంబంధించిన చట్టబిల్లులు ప్రవేశపెట్టారు. నెహ్రూ పాలనలోని ఆర్థిక విధానాలపై ఆయన చేసిన విప్లవాత్మక విమర్శలు, ప్రత్యామ్నాయ ఆర్థిక సూత్రాల ప్రతిపాదనలు భారత రాజకీయ చరిత్రలో ప్రగతిశీల మైలురాళ్లుగా నిలిచాయి. లోహియా గారి ప్రసంగాలు, వ్యాసాలు, రచనలు భారతీయ రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై లోతైన విశ్లేషణను అందించాయి. 1950%–%67 మధ్య ఆయన రూపొందించిన సామాజిక న్యాయ బిల్లులు, రైతు సంక్షేమ చట్టాలు, కార్మిక హక్కుల పరిరక్షణ చట్టాలు భారత రాజకీయ చరిత్రలో స్థిరమైన పునాది వేశాయి. ఆయన ప్రజలలో చైతన్యాన్ని రగిలించి, సామాజిక సమానత్వం వైపు దారి చూపిన గొప్ప మార్గదర్శకుడు.

1967 అక్టోబర్ 12న 57 ఏళ్ల వయసులో లోహియా గారు పరమపదించారు. ఆయన మరణం భారత రాజకీయ రంగానికి అపూర్వ నష్టం. అయినా ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు, జీవన విలువలు భారత ప్రజాస్వామ్య చైతన్యంలో నేటికీ సజీవంగా ఉన్నాయి. సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువలు, యువతలో చైతన్యం పెంపొందించడానికి ఆయన చేసిన కృషి భారత చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచింది. డాక్టర్ రామ్ మనోహర్ లోహియా జీవితం మనకు ఒక గొప్ప పాఠం. సమాజంలో అసమానతలను తొలగించి, ప్రజాస్వామ్యాన్ని ప్రజల జీవితాల్లోకి తీసుకురావాలన్న ఆకాంక్ష ఆయన సూత్రాల సారం. ఆర్థిక, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన త్యాగం, పోరాటం భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తాయి. ఆయన ఆలోచనలు నేటి భారత రాజకీయాలకు మార్గదర్శకంగా ఉండి, సమాజాన్ని సమానత్వం, న్యాయం, చైతన్య దిశలో నడిపిస్తాయి. లోహియా గారి జీవితం ఒక ఆదర్శం ౨ సామాజిక న్యాయానికి ప్రతీక, ప్రజాస్వామ్య చైతన్యానికి శాశ్వత దీప్తి.

# కదలికకు కీళ్లే కీలకం

మన ప్రతి కదలికకూ కీలే.. కీలకం! జాయింట్లు మృదువుగా, సజావుగా, సున్నితంగా కదులు తుంటేనే... మన జీవితం హాయిగా, సుఖంగా సాగుతుంటుంది. అది వేళ్ల, మణికట్టు, భుజం, చివరికి పాదాల, వేళ్ల ఏ జాయింట్లు అయినా కావచ్చు.. మోకాలి కీళ్లు కావచ్చు. ఏ కదలికకైనా ఈ కీళ్లే కీలకం. మరి మన శరీరంలో ఈ కీళ్లు ఉగ్రరూపం దాలిస్తే కాలు, చేయి మెదపాలంటే కష్టం. మారు తున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు అనేక రకాల అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంటాయి. అందులో ఆర్థరైటిస్ కూడా ఒకటి. ఇది గ్రీకు పదాలైన "ఆర్త్రో" నుండి ఉద్భవించింది, అంటే "ఉమ్మడి", మరియు "ఐటిస్", అంటే "మంట". మానవ ఆర్థరైటిస్ యొక్క మొట్ట మొదటి జాడలు క్రీ.పూ 4500 నాటివి. ప్రారంభ నివేది కలలో, ఆర్థరైటిస్‌ను చరిత్రపూర్వ ప్రజల అత్యంత సాధారణ వ్యాధిగా సూచిస్తారు. కీళ్ల అరుగుదలనే ఆర్థరైటిస్ అంటాం. కీళ్ల నొప్పులు అధికంగా తుంటి, మోకాలులో వస్తుంటాయి. చేతి, మోచేతిలోనూ కీళ్ల నొప్పులు రావచ్చు. శరీరంలో మోకాలే పెద్ద కీలు. శరీర బరువును సగానికిపైగా మోకాలే మోస్తుంటుంది. వయసు పెరుగుతున్న కొద్దీ కీళ్లలో ఉండే కీలకమైన మృదులాస్థి అనే పదార్థం కరిగిపోతుంది. అది నిరంతరం కరుగుతూ మళ్లీ ఏర్పడు తుండటం దాని ప్రత్యేకత. అయితే 40–45 ఏళ్ల మధ్య మృదులాస్థి పున రుత్పత్తి తగ్గడం మొదలవుతుంది. దీంతో కీళ్లవాపు, నొప్పి, నడవలేక పోవడం వంటివి వస్తాయి. ఈ విధంగా జరగడాన్నే కీళ్ల నొప్పి లేదా ఆర్థరైటిస్ అంటారు. కీళ్లనొప్పికి జన్యు పరమైన కారణాలూ ఉంటాయి. ప్రధానంగా వయసు, జన్యు పరమైన కారణాలతోనే ఆర్థరైటిస్ వస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎంకైలోడింగ్ ఆర్థరైటిస్ అనే 2 రకాలున్నాయి. సాధారణ ఆర్థరైటిస్‌కు ఈ రెండూ భిన్నం. ఈ రెండింటిలో ఉపశాఖలుగా మరో 15 ఆర్థరైటిస్‌లు ఉన్నాయి. ఒకసారి తగులుకుంటే వదిలి పెట్టవు. పూర్తిగా నిర్మూలించలేం. స్టెరాయిడ్స్ తదితర మందులు వాడటం వల్ల వీటిని నియంత్రించ వచ్చు. ఇక సోరియాసిస్ కూడా ఆర్థరైటిస్‌కు దారితీస్తుంది. రీటస్ డిసీజ్ అంటే కంటి చూపు మంద గించడం ద్వారా కీళ్ల నొప్పులు వచ్చే అవకాశ ముంది. ఇలాంటి జబ్బులు వస్తే 20–30 ఏళ్లకే ఆపరేషన్లు చేయాల్సి ఉంటుంది. గతంలో 50–60 ఏళ్లలో కనిపించే ఆర్థరైటిస్‌ను ఇప్పుడు 35–40 ఏళ్లలోనే చూస్తున్నాం. దీన్ని ముందుగా గుర్తించి నియంత్రణ చర్యలు తీసుకోక పోతే మున్ముందు నడవలేని, కదల్లేని పరిస్థితులు రావొచ్చని వైద్యులు హెచ్చరి స్తున్నారు. కింద కూర్చోవడం వల్ల, సాధారణ మరుగుదొడ్లు వాడినా మోకాలి నొప్పులు వస్తాయి. ఈ కీళ్లకు వచ్చే అతి పెద్ద సమస్య ఆర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతా వాచి పోయి కదపా లంటేనే తీవ్రమైన నొప్పి, బాధతో జాయింటులో అరిగి పోవడం వల్ల రావచ్చు. దాన్ని "ఆస్టియో ఆర్థ్రైటిస్" అంటారు. ఇప్పుడు ఎక్కువ మంది అనుభవిస్తున్న మోకాళ్ల నొప్పుల బాధ ఇదే. ఇక ఒంట్లో ఏద్కెనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్లనొప్పి రావచ్చు. దీన్ని "ఇన్ఫెక్టివ్ ఆర్థ్రైటిస్' అంటారు. సోరియాసిస్ వంటి చర్మ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపు, నొప్పి పలకరించవచ్చు. దాన్ని "సోరియాటిక్ ఆర్థ్రైటిస్" అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, నీళ్ల విరేచనాల వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కూడా కీళ్ల వాపు రావచ్చు. దాన్ని "రియాక్టివ్ ఆర్థ్రైటిస్" అంటారు. చికున్‌గన్యా వంటి వైరల్ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపులు రావచ్చు, వీటిని "వైరల్ రియాక్టివ్ ఆర్థ్రైటిస్" అంటారు. ఇలా కీళ్ల వాపుల్లో ఎన్నో రకాలు న్నాయి. అయితే ఇవన్నీ కూడా ఏదో ఒక ప్రత్యేకమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ల నొప్పులు! వీటికి భిన్నంగా... స్పష్టమైన కారణమేదీ తెలియ కుండానే ఆరంభమయ్యే అతి పెద్ద సమస్య... రుమటాయిడ్ ఆర్థ్రైటిస్! కీళ్లవాతం!! వేళ్లు, మణికట్టు వంటి చిన్న జాయింట్లను ఎక్కువగా పట్టి పీడించే ఈ కీళ్లవాతం.. దీర్ఘకాలం ఉండిపోయే సమస్య! దీన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ల వంటి ఇతరత్రా అవయవాలూ ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ– దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకు వచ్చే విధానాలు అందుబాటులో ఉన్నాయి. అందుకే 'ప్రపంచ ఆర్థ్రైటిస్ దినం' సందర్భంగా ఈ కీళ్లవాతం గురించి అవగాహన కలిగి వుండాలి. మన శరీరంలో ఒక అద్భుతమైన రక్షణ వ్యవస్థ ఉంది. అదే 'రోగ నిరోధక వ్యవస్థ'. మనం వ్యాధుల బారినపడకుండా.. ఎటువంటి సూక్ష్మక్రిములూ మనపై దాడి చెయ్యకుండా నిరంతరం పహారా కాస్తుందీ వ్యవస్థ. రేయిం బవళ్లు ఈ బాధ్యతలను ఇది అద్భుతంగా నిర్వర్తిస్తుంటుంది. కానీ.. ఒక్కోసారి ఇది ఏకంగా మన శరీర భాగాల మీదే దాడి చేసేస్తుంది. ఫలితమే రకరకాల 'ఆటో ఇమ్యూన్' సమస్యలు. కీళ్లవాతం.. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ కూడా ఇలా తలెత్తే సమస్యే! ఇది మన కీళ్లలో ఎముకల మధ్య ఉండే మృదువైన 'సైనోవియం' పొరను చూసి, దానిపై దాడి చేసి దెబ్బతీయటం ఆరంభిస్తుంది. దీంతో కీళ్లు ఎర్రగా వాచిపోవటం, నొప్పుల వంటి బాధలన్నీ ఆరంభ మవుతాయి. సాధారణంగా ఇతరత్రా కీళ్ల నొప్పులైతే శరీరంలోని ఏదో ఒకవైపు కీలుకు మాత్రమే వస్తాయి. కానీ రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌లో– ఒకేసారి రెండు వైపులా వాపు కనిపిస్తుంది. అంటే ఉదాహరణకు కుడి చేతి వేలి కీళ్లు వాస్తే, ఎడమ చేతి వేలి కీళ్లు కూడా వాస్తుంటాయి. కుడి మణికట్టు కీలు వాస్తే, ఎడమ మణికట్టు కీలూ వాస్తుంది. అలాగే ఈ వాపు ఏకకాలంలో శరీరంలోని చాలా కీళ్లకూ రావచ్చు. కీళ్లవాతం ఏ వయసు వారికైనా రావచ్చుగానీ సాధారణంగా పెద్దవారి లోనే.. అదీ 30–60 ఏళ్ల మధ్య వయసు వారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. ముఖ్యంగా– ఇది మహిళల్లో ఎక్కువ. కీళ్లవాతం సాధారణంగా శరీరంలోని చిన్న కీళ్లతో మొదలవు తుంది. అంటే చేతివేళ్లు, మణికట్టు, కాలివేళ్ల వంటి వాటితో ఆరంభమై క్రమేపీ మోకాలు, తుంటి వంటి పెద్ద జాయింట్లకూ రావచ్చు. వాపు, నొప్పి వంటివన్నీ చిన్న జాయింట్లతో ఆరంభం కావటం దీని ప్రత్యేక లక్షణం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ బాధితుల్లో చాలా కొద్దిమందికి మాత్రమే కీళ్ల మార్పిడి అవసరం అవుతుంది. కీళ్లవాతం కొంతకాలం పెరుగుతూ తగ్గుతూ ఉండటం దీని మరో ప్రత్యేకత. కీళ్లవాతం వచ్చిన తొలిదశలో కీళ్ల మీది పైపొర మాత్రమే దెబ్బతింటుంది. వ్యాధి ముదురుతున్న కొద్దీ క్రమేపీ అది కీళ్లను, లోపలి ఎముకలను కొరికేస్తుంది. ఇంకా తీవ్రమైతే కీళ్ల మధ్య ఖాళీ తగ్గిపోతుంది. దీంతో ఎముకల రాపిడి కారణంగా నొప్పి వస్తుంది. కొన్నాళ్లకు కీళ్లు మొత్తం దెబ్బతింటాయి. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌ను నియంత్రించు కోకపోతే – గుండె జబ్బులు, పక్షవాతం వంటివి పదేళ్ల ముందుగానే వచ్చే ప్రమాదం ఉంది. కళ్లు పొడిబారటం, లాలాజలం తగ్గిపోవటంతో పాటు గుండె చుట్టూ, వూపిరితిత్తుల చుట్టూ నీరు చేరటం వంటి ఇబ్బందులూ ఎదురవ్వచ్చు. వ్యాధిని సత్వరమే గుర్తించి చికిత్స ఆరంభిస్తే ఈ కీళ్ల మార్పిడి అవసరం అంతగా రాదు. చిన్న కీళ్లకు ఈ మార్పిడి అవకాశమూ ఉండదు. అందుకే మందులతో చికిత్సకే ప్రాధాన్యం ఇస్తారు. కీళ్లవాతం బాధితుల్లో చాలామంది పూర్తి విశ్రాంతిగా పడుకుంటూ వ్యాయామం మానేస్తుంటారు. ఇది సరికాదు. వ్యాయామం చేయకపోతే కీళ్లు గట్టిగా బిగుసుకు పోతాయి. కొన్నిసార్లు ఆపరేషన్ చేసినా ఫలితం ఉండక పోవచ్చు. మందులతో నొప్పి తగ్గాక వ్యాయామం మొదలెట్టాలి. నొప్పి తగ్గుతున్న కొద్దీ వ్యాయామం చేసే సమయాన్ని కూడా పెంచుకోవాలి. ఏరోబిక్, యోగా, నడక వంటి వ్యాయామాలు ఏవైనా చేయొచ్చు. పొగ తాగకూడదు. బరువు పెరగ కుండా, శరీరానికి తగ్గట్లుగా ఉండాలి. ఆర్థరైటిస్‌ను ముందుగా గుర్తించకపోతే పనిచేసే సామర్థ్యం తగ్గిపోతుంది. దీనివల్ల శరీరంలో కొవ్వు పెరిగిపోతుంది. ఫలితంగా గుండెకు చేటు తెస్తుంది. అలాగే మెటబాలిజం తగ్గుతుంది. దీంతో ఒత్తిడి పెరుగుతుంది. మన జనాభాలో సుమారు ఒక శాతం మంది దీంతో బాధపడు తున్నారు. కీళ్ల 20 శాతం అరుగుదల ఉంటే, దాన్ని పెరగకుండా చూసుకోవాలి. మృదులాస్థి పెరగడానికి మందులు ఇస్తారు. అవి వాడాలి. సైక్లింగ్, ఈత వంటివి చేయాలి. దీని వల్ల కీళ్లపై ప్రభావం చూపదు. నిర్ణీత మోతాదులో డాక్టర్ల సూచన మేరకు నడవవచ్చు. ఏదైనా సమతుల్య మైన శారీరక శ్రమ, వ్యాయామం అవసరం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ దీర్ఘకాలిక సమస్య. కాబట్టి చికిత్స కూడా దీర్ఘకాలం, జీవితాంతం తీసుకోవాల్సి ఉంటుంది.

# అన్నదాతకు అభయం



న్యూఢిల్లీ

దేశంలో తృణధాన్యాల ఉత్పత్తిని భారీగా పెంచడంతోపాటు దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో సాగును ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు కీలక పథకాలకు శ్రీకారం చుట్టారు. రూ.24,000 కోట్లతో అమలు చేసే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన(పీఎం%-%డీడీకేవై)తోపాటు రూ.11,440 కోట్లతో అమలయ్యే 'మిషన్ ఫర్ ఆత్మనిర్భర్ ఇన్ పల్సెస్'ను లాంఛనంగా ప్రారంభించారు. అలాగే వ్యవసాయం, పశు పోషణ, మత్స్య, ఆహార శుద్ధి రంగాలకు సంబంధించి రూ.5,450 కోట్ల విలువైన ప్రాజెక్టులు సైతం ప్రారంభించారు. రూ.815 కోట్ల విలువైన మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధన సంస్థలో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆహారం విషయంలో దిగుమతులపై ఆధారపడడం తగ్గించుకోవాలని, ఎగుమతులు పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టంచేశారు. గతంలో అధికారం చెలాయించిన కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే వ్యవసాయ రంగం వెనుకంజలో ఉందని ఆరోపించారు. వ్యవసాయం, దాని బంధాల రంగాలపై కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఏనాడూ ఒక వ్యూహం గానీ, లక్ష్యం గానీ లేవని మండిపడ్డారు.

**అంతర్జాతీయ మార్కెట్ల తలుపులు తట్టాలి**

పీఎం%-%డీడీకేవైతోపాటు తృణధాన్యాల మిషన్ అమలుకు రూ. 35,000 కోట్లకుపైగా ఖర్చు చేయబోతున్నామని, దీనివల్ల కోట్లాది మంది రైతన్నలకు లబ్ధి చేకూరుతుందని, వారి జీవితాల్లో మార్పులు వస్తాయని ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ రెండు పథకాలను రాబోయే రబీ సీజన్ నుంచి 2030%-%31 దాకా అమలు చేస్తారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. వికసిత్ భారత్ సాధనలో అన్నదాతలదే కీలక పాత్ర అని తేల్చిచెప్పారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించామంటే ఆ ఘనత రైతులదేనని ప్రశంసించారు. అదే స్ఫూర్తితో వికసిత్ భారత్ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ మార్కెట్ల అవసరాలకు తగ్గట్టుగా ఆహారం ఉత్పత్తి చేయాలని సూచించారు. అంతర్జాతీయ మార్కెట్ల తలుపులు తట్టాలని, విదేశాల్లోని డిమాండ్‌ను తీర్చే పంటలు పండిస్తే మనకు లాభదాయకమని పేర్కొన్నారు. ఆహార దిగుమతులు తగ్గించుకోవడం, ఎగుమతులు పెంచుకోవడం అనే రెండు కీలక లక్ష్యాలు కచ్చితంగా సాధించుకోవాలని వివరించారు. ఇందుకు నేడు ప్రారంభించిన రెండు కొత్త పథకాలు దోహదపడతాయని తెలిపారు.

**పంటల వైవిధ్యంపై దృష్టి పెట్టాలి**

కేవలం వరి, గోధుమలే కాకుండా పంటల వైవిధ్యంపై దృష్టి పెట్టాలని రైతులకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ప్రొటీన్ భద్రత కల్పించడానికి తృణధాన్యాల సాగును పెంచాలని చెప్పారు. తృణధాన్యాల ఉత్పత్తి, వినియోగంలో ప్రపంచంలో మన దేశమే తొలిస్థానంలో ఉందన్నారు. అయినప్పటికీ మన అవసరాల కోసం విదేశాల నుంచి దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోందని అసంతృప్తి వ్యక్తంచేశారు. 'తృణధాన్యాల మిషన్' కింద తృణధాన్యాల సాగును 2030 నాటికి 35 లక్షల హెక్టార్లకు పెంచనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఏటా 252.38 లక్షల టన్నుల తృణధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయని, 2030%-%31 నాటికి దీన్ని 350 లక్షల టన్నులకు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించారు.

**సాగులో సంస్కరణలకు పెద్దపీట**

ఇక పీఎం%-%డీడీకేవై కింద 100 జిల్లాలో పంటల సాగు పెంచబోతున్నామని, వేర్వేరు శాఖలకు సంబంధించిన 36 పథకాలను మిళితం చేయబోతున్నామని ప్రధానమంత్రి పేర్కొన్నారు. పంటల ఉత్పత్తిని పెంచడం, పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, సాగునీరు సదుపాయం, పంటల నిల్వ సామర్థ్యం మెరుగుపర్చడం, రైతులకు రుణాలు ఇవ్వడం ఈ పథకం ప్రధాన లక్ష్యాలని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల వల్ల అధోగతి పాలైన వ్యవసాయ రంగాన్ని తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గాడిలో పెట్టామని గుర్తుచేశారు. ఈ రంగంలో సంస్కరణలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు.

పెట్టుబడులు పెంచుతున్నామని, విత్తనాల నుంచి మార్కెట్ల దాకా సంస్కరణలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. గత 11 ఏళ్లలో వ్యవసాయ బడ్జెట్‌ను ఆరు రెట్లు పెంచామని తేల్చిచెప్పారు. తమ ప్రభుత్వ చర్యల వల్ల వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు రెండు రెట్లు పెరిగాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులకు రూ.2 లక్షల కోట్లు అందజేశామని, ఇది చిన్న మొత్తం కాదని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వచ్చాక పదేళ్లలో రైతన్నల బాగు కోసం ఎరువులపై రూ.13 లక్షల కోట్ల రాయితీ ఇచ్చామన్నారు. తృణధాన్యాలు సాగు చేస్తున్న పలువురు రైతులతో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందర్భంగా సంభాషించారు.

# కరూర్ తొక్కిసలాట..
# మృతుల కుటుంబాల చెంతకు నటుడు విజయ్?



కరూర్ తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 41 మంది కుటుంబాలను ప్రముఖ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ఆదివారం కలవనున్నట్లు సమాచారం. అయితే బాధిత కుటుంబాల ఇంటింటికి వెళ్లి కాకుండా అందరినీ ఒక ప్రత్యేక వేదికపై విజయ్ కలువనున్నట్లు టీవీకే పార్టీ ప్రకటించింది. ధర్మపురి జిల్లా లో ప్రత్యేక వేదికను సిద్ధం చేస్తున్నారు. విజయ్ తొక్కిసలాటలో మరణించిన 41 మంది కుటుంబాల సభ్యులతో మాట్లాడి పరామర్శించ నున్నారు. వారికి ధైర్యం చెప్పనున్నారు. కాగా కరూర్‌లో సెప్టెంబర్ 27న టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఆ ర్యాలీకి జనం ఊహించని రీతిలో తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 41 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు. అయితే విజయ్ బాధితులను కలిసే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రతను ఏర్పాటు చేయాలని టీవీకే పార్టీ విజ్ఞప్తి చేసింది. అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. వేదిక నుంచి ఒక కిలోమీటరు మేర ప్రజలు ఎవరూ రాకుండా చర్యలు తీసుకోవాలని పార్టీ వర్గాలు కోరాయి. కేవలం బాధిత కుటుంబాలకు మాత్రమే వేదిక వద్దకు ప్రవేశం ఉంటుందని వారు తెలిపారు.

## నిజంగా శాంతి కోసం కృషి చేసే వ్యక్తులనే ఎంపిక చేస్తాం..

# వైట్‌హౌస్‌కు నోబెల్ కమిటీ కౌంటర్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నిరాశ ఎదురైన విషయం తెలిసిందే. నోబెల్ శాంతి బహుమతిపై ట్రంప్ పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి. ట్రంప్ 'శాంతి' ఆశలపై నీళ్లు చల్లుతూ 2025 నోబెల్ శాంతి బహుమతి వెనెజువెలా ప్రధాన ప్రతిపక్ష నాయకురాలు, ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న మరియా కొరీనా మచాడోకు నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే. ట్రంప్‌ను కాకుండా వెనెజువెలా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడోను నోబెల్ శాంతి బహుమతికి ఎంపిక చేయడంపై వైట్‌హౌస్ అసంతృప్తి వ్యక్తం చేసింది. మచాడోని ఎంపిక చేయడం ద్వారా నోబెల్ కమిటీ శాంతి కన్నా రాజకీయాలకే ప్రాధాన్యం ఇచ్చిందని విమర్శించింది. వైట్‌హౌస్ విమర్శలపై నోబెల్ కమిటీ స్పందించింది. 'శాంతి' ప్రకటన విషయంలో నియమ, నిబంధనల ప్రకారమే నడుచుకున్నట్లు తెలిపింది. కమిటీ చైర్మన్ జోర్గెన్ వాట్నే ఫ్రైడ్నెస్ మాట్లాడుతూ.. 'నోబెల్ అవార్డుల ఎంపికకు ముందు అన్నిరకాలుగా పరిశీలన జరుపుతాం. అవార్డు అందుకోవడానికి అన్ని అర్హతలు ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే ఎంపిక చేస్తాం. నోబెల్ పీస్ ప్రైజ్ కోసం ఏటా వేల సంఖ్యలో దరఖాస్తులు వస్తాయి. వాటన్నింటినీ పరిశీలించి నిజంగా శాంతి కోసం కృషి చేసే వ్యక్తులనే ఎంపిక చేస్తాం. నోబెల్ బహుమతి గ్రహీతల ఫొటోలు ఉన్న గదిలో కమిటీ కూర్చుంటుంది. ఆ గదిలో ధైర్యం, సమగ్రత నిండి ఉంటాయి. చేసిన కృషి, ఆల్ఫ్రెడ్ నోబెల్ అభీష్టంపైనే మా నిర్ణయం ఆధారపడి ఉంటుంది. ఇందులో ఇతర అంశాలు ఏవీ ప్రభావం చూపబోవు' అని స్పష్టం చేశారు.

## మోదీని ట్రంప్ సన్నిహితుడిగా భావిస్తారు



ఇంటర్నెట్ డెస్క్

భారత్‌తో బంధాన్ని అమెరికా ఎంతో విలువైనదిగా భావిస్తుందని ఆ దేశ రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు. ఆరు రోజుల భారత పర్యటనలో ఉన్న ఆయన ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్యం, సాంకేతికత వంటి ద్వైపాక్షిక అంశాలతోపాటు కీలక ఖనిజాల ప్రాముఖ్యతపైనా చర్చించామని చెప్పారు. విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, విదేశాంగ కార్యదర్శి మిస్రీతోనూ వరుస సమావేశాలు నిర్వహించానని అన్నారు. ఇక ప్రధాని మోదీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అత్యంత సన్నిహితుడిగా భావిస్తారని అమెరికా రాయబారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మోదీ, ట్రంప్‌లతో కూడిన ఓ ఫొటోను ప్రధానికి బహూకరించారు.

ఈ భేటీపై ప్రధాని మోదీ కూడా స్పందించారు. భారత్‌లో అమెరికా రాయబారిగా నియమితులైన సెర్గియో గోర్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్నారు. గోర్ హయాంలో భారత్-అమెరికాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్ అమెరికా సంబంధాల్లో ఇటీవల ఘర్షణ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీల ఫోన్ సంభాషణలతో ఇవి పునరుద్ధరణ దిశగా కొనసాగుతున్నాయి.

## మూడో తరగతి నుంచే ఏఐ!



న్యూఢిల్లీ

విద్యారంగంలో కీలక మార్పులకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుడుతున్నది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి 3వ తరగతి నుంచే విద్యార్థులందరికీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని పాఠశాలలో తప్పనిసరిగా చేర్చాలని విద్యా మంత్రిత్వశాఖ ప్రణాళికలు రూపొందిస్తున్నది. దీనికి సంబంధించి ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఈ ఫ్రేమ్‌వర్క్‌ను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) సిద్ధం చేస్తున్నది. ప్రస్తుతం 18 వేలకుగాపైగా సీబీఎస్ఈ పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి ఏఐని ఒక నైపుణ్య కోర్సుగా అందిస్తున్నారు. ఏఐ, ఉద్యోగాలపై నీతి ఆయోగ్ విడుదల చేసిన ఒక నివేదిక ప్రకారం ఏఐ కారణంగా సుమారు 20 లక్షల సంప్రదాయ ఉద్యోగాలు కనుమరుగైనా, సరైన వాతావరణాన్ని సృష్టిస్తే 80 లక్షల కొత్త ఉద్యోగాలు పుట్టుకొచ్చే అవకాశం ఉంది. ఏఐ రంగంలో భారత భవిష్యత్తు కోసం ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు కలిసి పనిచేయాలని, తగినంత మౌలిక సదుపాయాలు కల్పించాలని నివేదిక సిఫార్సు చేసింది. ఈ దిశగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే, ఏఐ రంగంలో భారత్ కేవలం తన ఉద్యోగులను కాపాడుకోవడమే కాకుండా, ప్రపంచ ఏఐ పటంలో నాయకత్వం వహించగలదని నివేదిక స్పష్టం చేసింది.

## అరట్టై వాడండి



నేటికాలంలో వాట్సప్ గురించి తెలియని వారంటూ ఉండరు. ప్రతి ఒక్కరి సెల్ ఫోన్ లో ఈ ఫీచర్ తప్పనిసరి గా ఉంటుంది. ఇక కొందరు అయితే తెల్లవారింది మొదలు పడుకునే వరకు వాట్సాప్ చాట్ లో మునిగి తేలుతుంటారు. అయితే ఇటీవల విదేశీ వస్తువులను, ఫీచర్లను వాడవద్దు అనే నినాదం పెరిగింది. ఈ క్రమంలోనే వాట్సప్‌కు పోటీగా స్వదేశీ మెసేజింగ్ యాప్ 'అరట్టై' వచ్చింది. ప్రస్తుతం దీని పేరు నెట్టింట మార్మోగుతోంది. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనూ అరట్టై గురించి ప్రస్తావన వచ్చింది. మరి..ఏ సందర్భంలో వచ్చింది, ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.. వాట్సప్ అకౌంట్ పునరుద్ధరణకు సంబంధించి సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. దానిపై శనివారం సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వాట్సప్ లేకపోతే ఏం.. అరట్టై వాడొచ్చు కదా అని సూచించింది. తన ఖాతాను వాట్సప్ బ్లాక్ చేసిందని, దాన్ని పునరుద్ధరించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఓ వ్యక్తి రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. సోషల్ మీడియాలో ఉన్నట్టుండి ఇలా అకౌంట్లను నిషేధించకుండా ఉండేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్ సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని కోరాడు. దీనిపై న్యాయస్థానం కూడా ఒకింత అసహనం వ్యక్తంచేసింది. వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుంది? అని ప్రశ్నించింది. పిటిషనర్ ఓ డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్నాడని, వాట్సప్‌లోనే తన క్లయింట్‌లతో టచ్‌లో ఉన్నారని, ఉన్నట్టుండి ఆ ఖాతాను బ్లాక్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిచ్చాడు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయని, వాటిని ఉపయోగించొచ్చు కదా..! అని ప్రశ్నించింది. ఈ మధ్యే స్వదేశీ యాప్ 'అరట్టై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండని సూచించింది. దీనిపై ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను కొట్టేసింది. సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలకు కంగుతిన్న పిటిషనర్.. కోర్టు అనుమతితో తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నాడు.ద

# అక్టోబర్ చివరినాటికి 'ప్రాణహిత' కొత్త డీపీఆర్

హైదరాబాద్/ వరంగల్

ప్రాణహిత%–%చేవెళ్ల ప్రాజెక్టు పనుల పునరుద్ధరణ కోసం సవరించిన సవివర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీని వేగవంతం చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖపై సచివాలయంలో మంత్రి శనివారం సమీక్షించా రు. ఇటీవల తుమ్మిడిహెట్టి, సుందిళ్లను సందర్శించిన అధికారులు సమర్పించిన క్షేత్ర పరిశీలనల నివేదికలను పరిశీలించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా గతంలో నిర్మించిన ప్రధాన కాలువ, ఇతర నిర్మాణాలు చాలావరకు చెక్కుచెదరకుండా ఉన్నాయని, స్వల్ప మరమ్మతుల తర్వాత ఉపయోగించుకోవచ్చని అధికారులు వివరించారు. 71 కి.మీ.లు విస్త రించి ఉన్న ప్రధాన కాలువ నెట్‌వర్క్ ఉపయోగించదగిన స్థితిలో ఉందని, రెండు ప్రధాన అక్విడక్ట్‌లు 70 శాతం పూర్తయ్యాయని అధికారులు నివేదించారు. తుమ్మిడిహెట్టి వద్ద బరాజ్ నిర్మించి అక్కడి నుంచి సుందిళ్ల బరాజ్ వరకు నీటిని గ్రావిటీతో తరలించొచ్చని ఇంజనీర్లు చేసిన సూచనను ఆయన స్వాగతించారు. దీనితో కొత్త పంప్‌హౌస్ నిర్మించి బహుళ దశల్లో లిఫ్టింగ్ చేయాల్సిన అవసరం ఉండదని అధికారులు వివరించారు. సుందిళ్ల బరాజ్ నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటిని లిఫ్ట్ చేసుకోవచ్చని అధికారులు మంత్రికి తెలియజేశారు. తుమ్మిడిహెట్టి నుంచి 71 కి.మీ. ప్రధాన కాల్వలో 45 కి.మీ. కాల్వ తవ్వకం పూర్తయిందని, ఇతర పనులూ పాక్షికంగా పూర్తయ్యాయని క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తించినట్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించి రెండు ప్రత్యామ్నాయాలపై సమగ్ర ప్రతిపాదనలు సమర్పిస్తే నెలాఖరులోగా తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు. వచ్చే వారం మళ్లీ సమీక్షిస్తానని, అక్టోబర్ చివరి నాటికి సవరించిన డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు.



**ప్రాజెక్టుల స్థలాల్లో సౌర ప్లాంట్లు**

సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన సాగునీటి ప్రాజెక్టుల భూములను గుర్తించాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ఉత్పత్తి చేసే విద్యుత్‌ను సాగునీటి పథకాలు, పంపింగ్ స్టేషన్ల నిర్వహణకు ఉపయోగిస్తే పెద్ద మొత్తంలో విద్యుత్ చార్జీలను ఆదా చేయొచ్చని చెప్పారు.

**ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నరు**

బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పదే పదే బద్నాం చేస్తున్నాడని, తమ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుకు, ఆల్మట్టి ఎత్తు పెంపునకు పూర్తిగా వ్యతిరేకమని మంత్రి ఉత్త మ్ స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్నారు. గోదావరి, కృష్ణాజలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని పునరుద్ఘాటించారు.

**ధాన్యం దిగుబడిలో తెలంగాణ అరుదైన రికార్డు**

ధాన్యం దిగుబడిలో తెలంగాణ అరుదైన రికార్డు నమోదు చేసుకోనుందని మంత్రి ఎన్.ఉత్తమ్ చెప్పారు. దేశ చరిత్రలోనే అత్యధికంగా కోటీ 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ నిలబడుతుందన్నారు. ధాన్యం కొనుగోళ్లపై శనివారం సాయంత్రం భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 8,342 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని, అందులో కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, సిద్దిపేట, నల్లగొండ జిల్లా కేంద్రాలలో ఇప్పటికే 1,205 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్టు వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ఈనెల 16న హైదరాబాద్‌లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకు నీటిని ఎత్తిపోయకుండా, కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్కనీరు వాడకున్నా, తెలంగాణ వరిసాగులో రికార్డు సృష్టించిందన్నారు. నర్సంపేట ఎమ్మె ల్యే దొంతి మాధవరెడ్డికి మాతృవియోగం జరగ్గా.. ఆయనను పరామర్శించేందుకు మంత్రి ఉత్తమ్ శనివారం హనుమకొండకు వచ్చారు. అనంతరం మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులతో కలిసి మీడియాతో మాట్లాడారు.

# హైకోర్టు స్టేపై సుప్రీంకు వెళతాం

హైదరాబాద్/నిజామాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రాజీ పడే ప్రసక్తే లేదని, హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశకుమార్ గౌడ్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర చేస్తున్నాయని, ప్రధాన ముద్దాయి బీజేపీ అని విమర్శించారు. శనివారం మహేశ్ గౌడ్ నిజామాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'మాకు దమ్ము ధైర్యం




ఉన్నందునే బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామ'ని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో చేసిన ధర్నాకు బీజేపీ నేతలు ఎందుకు ముఖం చాటేశారో జవాబు చెప్పాలన్నారు. 'బీసీల నోటి కాడ ముద్దను బీజేపీ, బీఆర్ఎస్ లాగేసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. హైదరాబాద్ నుంచి నిజామాబాద్ మీదుగా ముంబై రైల్వే లైన్ విషయమై సీఎంతో చర్చించినట్టు తెలిపారు. కామారెడ్డి బీసీ సభ తప్పకుండా నిర్వహిస్తామన్నారు. బనకచర్ల విషయంలో ఒక చుక్క నీటిని కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే బనకచర్ల జీవోలు విడుదల అయ్యాయని, మాజీ మంత్రి హరీశ్‌రావు తప్పులు కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# 'ఇందిరమ్మ'కు ఏఐ అండ





-మొదటిపేజీ తరువాయి

సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఒకరి ఖాతాకు మరొకరి ఆధార్ నంబర్‌ను అనుసంధానించారు. దీంతో లబ్ధిదారులకు బదులు ఇతరుల ఖాతాల్లో సొమ్ము జమ అవుతోంది. ఇది బహిర్గతం కావడంతో చెల్లింపు విధానంలో మార్పులు తీసుకువస్తున్నారు.

**సాంకేతిక వ్యవస్థలో మార్పులు**

ఆధార్ నంబర్ ఆధారంగా చెల్లింపు జరిగే సమయంలో లబ్దిదారు పేరును పరిశీలించేలా ఏఐ టెక్నాలజీతో అప్‌డేట్ చేస్తున్నారు. లబ్దిదారు జాబితాలో ఉన్న పేరుతో అక్షరం అక్షరం సరిపోలేలా సాఫ్ట్‌వేర్‌ను ఫీడ్ చేస్తున్నారు. పేరులో ఏమాత్రం తేడా ఉన్నా ఆర్థిక సాయం బ్యాంకు ఖాతాలో జమ కాకుండా నిలిచిపోతుంది. లబ్దిదారు పేరు, ఆధా ర్ నంబర్ జత అయిన మరో వ్యక్తి పేరు ఒకటే అయినప్పుడు.. ఇంటి పేరుతో సరిపోల్చి చూడనున్నారు. ఇంటి పేరు ఒకటే అయినప్పుడు ఇంటి నంబరుతో సరిపోల్చి చూసేలా కొత్తగా అప్‌డేట్ చేస్తున్నారు. దీంతో ఆర్థిక సాయం మొత్తం తప్పు డు ఖాతాలో జమ కాకుండా ఉండటమే కాకుండా, అధికారులకు కూడా ఆ విషయాన్ని తెలిపేలా సాంకేతిక వ్యవస్థలో మార్పులు చేస్తున్నారు.

# గచ్చిబౌలి భూములపై హక్కులు రక్షిత కౌలుదారులవే



హైదరాబాద్

కౌలుదారుల హక్కులను నిర్ధారించే అధికారం ఆర్డీవోదేనని హైకోర్టు తేల్చి చెప్పింది. గచ్చిబౌలిలోని పలు సర్వే నంబర్లలో ఉన్న సుమారు 190.17 ఎకరాల వివాదాస్పద భూముల్లో 36.7 ఎకరాలపై హక్కులు రక్షిత కౌలుదారులవేనని తేల్చి చెప్పింది. ఈ భూములను కొనుగోలు చేశామని, వాటిపై హక్కులు తమవేనన్న డైమండ్ హిల్స్ అసోసియేషన్, దాని సభ్యులు, తదితరులకు చెందిన పిటిషన్‌లను కొట్టివేసింది. వ్యవసాయ భూములు నివాసిత భూములుగా మార్పిడి జరిగినందున కౌలుదారులకు హక్కులు ఉండవంటూ జాయింట్ కలెక్టర్ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాలు చేస్తూ హైకోర్టులో 40 వరకు పిటిషన్‌లు దాఖలయ్యాయి. వీటిపై సుదీర్ఘ విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి ఇటీవల తీర్పు వెలువరించారు. కౌలుదారుల హక్కులను నిర్ధారిస్తూ ఆర్డీవో ఇచ్చిన తీర్పును సమర్థించారు. ఆర్డీవో తీర్పును రద్దు చేస్తూ జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసిన తీరు సందేహాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు. కౌలుచట్టం ప్రకారం అధీకృత అధికారి అయిన ఆర్డీవో హక్కులను గుర్తించడంలో సరైన ఉత్తర్వులు జారీ చేశారని సమర్థించారు. జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులను రద్దు చేస్తూ ఆర్డీవో ప్రొసీడింగ్స్‌ను సమర్థించారు. కౌలుదారులకు హక్కులు లేవని, కొనుగోలు చేసిన తమకు చెందుతాయన్న డైమండ్ హిల్స్ అసోసియేషన్, తదితరుల అభ్యర్థనను తిరస్కరిస్తూ 156 పేజీల తీర్పు వెలువరించారు.

## కోటాపై ముందుకే!

-మొదటిపేజీ తరువాయి

కమిషన్ (ఎస్ఈసీ) జారీ చేసిన నోటిఫికేషన్ కూడా రద్దయిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలోనే హైకోర్టు విధించిన స్టే ఎత్తివేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కోర్టు మధ్యంతర ఉత్తర్వులకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాకే సుప్రీంను ఆశ్రయించాలనే నిర్ణయానికి వచ్చినట్టు విశ్వసనీయ సమాచారం.

**16న కేబినెట్‌లో చర్చ..**

ఈ నెల 16వ తేదీన కేబినెట్ భేటీ నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన ప్రాధాన్యత అంశాలు, ఏపీ చేపడుతున్న 'బనకచర్ల', ఆలమట్టి ఎత్తు పెంపు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్లిన తర్వాత ఎలాంటి తీర్పు వెలువడితే ఏ విధంగా ముందుకు వెళ్లాలనే దానిపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ జీవోలు, స్థానిక ఎన్నికల నిర్వహణతో ముడిపడిన వివిధ శాఖల మంత్రులు కూడా ఆయా అంశాలపై తమ అభిప్రాయాలను ఇప్పటికే వెల్లడించారు. మొత్తం 50 శాతం రిజర్వేషన్లతో ఈ ఎన్నికలు నిర్వహించుకోవచ్చునని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రత్యేక జీవో ద్వారా బీసీలకు అదనంగా కేటాయించిన 17 శాతం రిజర్వేషన్లను అన్ రిజర్వ్‌డ్ (జనరల్)గా పరిగణించి, పెంచిన రిజర్వేషన్లు సర్దుబాటు చేయాలని సూచించింది.
ఈ నేపథ్యంలో..బీసీ రిజర్వేషన్ల పెంపుదలకు సంబంధించి చేసిన కసరత్తు, ఆ దిశలో కొన్ని నెలలుగా సాగించిన కృషిని తుదకంటా కొనసాగించాలనే నిశ్చితాభిప్రాయానికి రాష్ట్ర ప్రభుత్వం వచ్చినట్టు సమాచారం. తద్వారా స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్లాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అంటున్నారు.

**సుప్రీంలో సమర్థ వాదనలు వినిపించాలి**

బీసీ రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రిజర్వేషన్ల కోసం బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే, ఏకసభ్య కమిషన్ ఏర్పాటు, ఎంపిరికల్ డేటా విశ్లేషణ అనంతర నివేదికల ఆధారంగా శాసనసభలో బిల్లులు ఆమోదం, వాటిని గవర్నర్ ఆమోదం కోసం పంపించిన తీరును సుప్రీంకోర్టుకు సవివరంగా తెలియజేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను, న్యాయ నిపుణులను కోరినట్లు సమాచారం.
ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలన్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 2018 పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు, స్థానిక సంస్థల్లో 50 శాతం పరిమితికి మించి రిజర్వేషన్ల అమలుకు మొదట ఆర్డినెన్స్ ఆ తర్వాత బిల్లుల ఆమోదం వంటి కీలక అంశాలలో జరుగుతున్న జాప్యాన్ని కూడా సుప్రీంకోర్టు దృష్టికి తీసుకురావాలని, రిజర్వేషన్లకు సంబంధించిన ట్రిపుల్ టెస్ట్‌ను పకడ్బందీగా నిర్వహించిన విషయం వివరించాలని నిర్ణయించారు. అసెంబ్లీలో బిల్లులకు అన్ని రాజకీయ పార్టీలు కూడా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయన్న విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించాలని భావిస్తున్నారు. రాష్ట్రపతి, గవర్నర్‌ల వద్ద 90 రోజుల పరిమితికి మించి బిల్లులు పెండింగ్‌లో ఉంటే అవి ఆమోదం పొందినట్టుగానే భావించాల్సి ఉంటుందని గతంలో సుప్రీంకోర్టు.. తమిళనాడు ప్రభుత్వం విషయంలో ఇచ్చిన ఉత్తర్వులను గురించి ప్రస్తావించనున్నట్టు తెలుస్తోంది. లక్షల మందికి పైగా ఉద్యోగులతో చేసిన సర్వే వివరాలను సుప్రీంకోర్టు ముందుంచాలని నిర్ణయించినట్లు సమాచారం.

## ఐకానిక్‌గా టీస్క్వేర్

-మొదటిపేజీ తరువాయి

చెందిన పలు సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శనివారమిక్కడ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి టీస్క్వేర్, ఏఐ హబ్ ప్రతిపాదిత అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. "సోషల్ మీడియా యుగం అవసరాల నేపథ్యంలో హైదరాబాద్‌ను ఒక డిజిటల్ కాన్వాస్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. టీస్క్వేర్ నిర్మాణానికి అత్యుత్తమ ప్రమాణాలతో, ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా డిజైన్లు పరిశీలించి అధికారులు ఆమోదించాలి. దీన్ని వినోదం, పర్యాటకం, ఆహారం, వ్యాపార కూడలిగా రూపొందించి, 24 గంటలూ సందర్శకుల్ని ఆకర్షించాలి. పెద్ద ఎలక్ట్రానిక్ డిస్‌ప్లేలు, డిజిటల్ ప్రకటనలతో ప్రపంచస్థాయి డిజిటల్ డిస్‌ప్లే ఎలివేషన్‌గా ఈ కట్టడాన్ని తీర్చిదిద్దాలి. తద్వారా అక్కడికి వచ్చే సందర్శకులకు ఉల్లాసభరితమైన అనుభూతిని అందించాలి. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా డిజైన్లు ఆమోదించాలి. టీస్క్వేర్ భవనంలో యాపిల్ లాంటి అంతర్జాతీయ బ్రాండ్లు తమ అవుట్‌లెట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. ఇందులో యుటిలిటీ జోన్ ఉండాలి" అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ఒకే గొడుగు కిందకు...**

రాష్ట్రంలో ఏఐ కార్యక్రమాలు, స్టార్టప్‌లు, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లను ఒకేగొడుగు కిందకు తీసుకువస్తూ నగరంలో ఏఐ ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేయనున్నాం. ప్రపంచ కంపెనీలు, పరిశోధన సంస్థలు, అంతర్జాతీయ ఏఐ హబ్‌లు సహకరించుకుంటూ నూతన ఆవిష్కరణలు రూపొందించేందుకు ఇది వేదికగా మారుతుంది. ఏఐ ఆధారిత ఆవిష్కరణలతో పాటు స్టార్టప్‌ల మద్దతుకు కార్పస్‌ఫండ్ ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ఏఐలో తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం 2024 నుంచి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గతేడాది సెప్టెంబరులో గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహించాం. ప్రభుత్వ అధికారుల కోసం ఏఐ కేటలిస్ట్ ప్రోగ్రాం రూపొందించాం. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రస్థాయి డిజిటల్ ప్రజామౌలిక సదుపాయాలైన తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్ (టీజీడెక్స్) ప్రారంభించాం" అని సీఎం తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేశ్‌రంజన్, సంజయ్‌కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, టీఫైబర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీశాఖ డిప్యూటీ కార్యదర్శి భవేశ్‌మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బరిలో కీర్తిరెడ్డి లేదా దీపక్‌రెడ్డి! నేడో రేపో బీజేపీ అభ్యర్థి ప్రకటన

న్యూఢిల్లీ




జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో బీజేపీ నుంచి జూటూరు కీర్తిరెడ్డి, లంకల దీపక్‌రెడ్డిల పేర్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో బీజేపీ ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర ఎన్నికల కమిటీ కసరత్తు చేసి జూటూరు కీర్తిరెడ్డి, లంకల దీపక్‌రెడ్డి, డాక్టర్ పద్మ, మాధవీలత, ఆలపాటి లక్ష్మీనారాయణ పేర్లతో ఓ జాబితాను రూపొందించింది. శనివారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఢిల్లీలో పార్టీ పెద్దలు బీఎల్ సంతోష్, సునీల్ బన్సల్‌కు ఆ జాబితాను అందచేశారు. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ లు తమ అభ్యర్థులను ప్రకటించగా, బీజేపీ కుల, బల సమీకరణాల ఆధా రంగా అభ్యర్థిని ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తోంది. కీర్తిరెడ్డి, లంకల దీపక్‌రెడ్డిలు పార్టీలో చురుగ్గా ఉన్నారు. ఆ ఇద్దరిలో ఒక్కరిని జూబ్లీహిల్స్ అభ్యర్థిగా బీజేపీ అధిష్టానం రెండు రోజుల్లో ప్రకటించనుంది.

# బిజినెస్

## పీఎన్‌బీ పండుగ ఆఫర్.. తక్కువ వడ్డీకే కారు లోన్




పండుగ సీజన్ సందర్భంగా కార్లు కొనేవారి కోసం పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) తక్కువ వడ్డీకే రుణాలివ్వనున్నట్టు ప్రకటించింది. ఏడాదికి కేవలం 7.85 శాతం నుంచి ప్రారంభమయ్యే కార్ లోన్ ఆఫర్ చేస్తూ బ్యాంకు వెల్లడించింది. దీంతో ఈ రేటు ప్రభుత్వ రంగ బ్యాంకులలోనే అత్యంత తక్కువ వడ్డీగా నిలిచింది. ఈ ఆఫర్ అక్టోబర్-డిసెంబర్ మధ్య మాత్రమే చెల్లుబాటు అవుతుందని బ్యాంకు తెలిపింది. అంతేకాకుండా కస్టమర్లకు సున్నా ప్రాసెసింగ్ ఫీజు, ఫ్లోటింగ్-రేటు రుణాలపై ముందస్తు చెల్లింపు లేదా ఫోర్‌క్లోజర్ ఛార్జీల మినహాయింపు, ఎక్కువ కాలం సౌకర్యంగా చెల్లించేలా ఏడేళ్ల వరకు ఈఎంఐ ఆప్షన్ ఉంటుందని బ్యాంకు పేర్కొంది.ముఖ్యంగా పండుగ ఆఫర్ కింద తక్కువ వడ్డీ రేటుతో పాటు బ్యాంకు నో-ఫీ పాలసీ సౌకర్యం ఇవ్వడం వల్ల కస్టమర్లు రూ. వేలాది ఆదా చేసుకోవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. నో-ఫీ పాలసీ అంటే వాహనం కొనే సమయంలో విధించే ప్రాసెసింగ్ ఫీజు వంటి అదనపు ఛార్జీలను తొలగించడం. ఇతర బ్యాంకుల్లో కార్లపై ఇచ్చే రుణాల వడ్డీ రేట్లను గమనిస్తే.. యూకో బ్యాంకు అతి తక్కువగా 7.60 శాతం ప్రారంభ వడ్డీ ఆఫర్ చేస్తోంది. కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 7.70 శాతం నుంచి, ఎస్‌బీఐ 8.8 శాతం నుంచి వడ్డీ ఆఫర్ చేస్తోంది. ప్రైవేట్ బ్యాంకుల్లో హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకులు 9.10 శాతం ప్రారంభ వడ్డీతో రుణాలిస్తున్నాయి.

## శాంసంగ్ నుంచి నయా ఫోన్



శాంసంగ్.... మన ఇండియాలో ఈ బ్రాండ్ కు చాలా మంది అభిమానులు ఉన్నారు. దానికి తగ్గట్టుగానే ఈ కంపెనీ నుంచి రకరకాల మొబైల్ ఫోన్స్ మార్కెట్లోకి లాంచ్ అవుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలోనే తాజాగా ఞఎంబఅస్త్ర కంపెనీ నుంచి మరో సరికొత్త సేఫ్టీ మొబైల్ వచ్చింది. శాంసంగ్ ఎం సిరీస్ లో భాగంగా శాంసంగ్ గెలాక్సీ ఎం 17 5జీ పేరుతో కొత్త స్మార్ట్ ఫోన్ తీసుకువచ్చారు. ఈ మేరకు అధికారిక ప్రకటన కూడా వెలువడింది. అయితే అక్టోబర్ 13వ తేదీ నుంచి విక్రయాలు ప్రారంభం అవుతాయి. రిటైల్ అలాగే ఈ-కామర్స్ లో ఈ మొబైల్ కొనుగోలు చేయవచ్చు. ఈ మొబైల్ ఫీచర్స్ ఒకసారి పరిశీలిస్తే, ఎలాంటి సైబర్ అటాక్స్ జరగకుండా ప్రొటెక్షన్ మొబైల్ కు ఉంటుందని కంపెనీ వెల్లడించింది. అంటే ఆరు సంవత్సరాల పాటు సెక్యూరిటీ అప్డేట్స్ ఇస్తుందట. ఈ మొబైల్ 6.7 అంగుళాల డిస్?ప్లే కలిగి ఉంటుంది. ప్రధాన కెమెరా వచ్చేసి 50 మెగాఫిక్సల్ ఉంటుంది. సెల్ఫీల కోసం 13 ఎంపీ కెమెరా ఇచ్చారు. సఫైర్ బ్లాక్, మూన్ లైట్ సిల్వర్ కలర్లలో ఈ మొబైల్ మార్కెట్ లో లభించనుంది. 4జీబీం128 జీబీ మోడల్ మొబైల్ ధర 12,499 రూపాయలుగా ఫిక్స్ చేశారు. ఇందులో 6జీబీం128జీబీ మొబైల్ ఫోన్ 14,000 రూపాయలుగా ఉంది. 8జీబీం128జీబీ మొబైల్ 15,499 రూపాయలకు అందిస్తున్నారు. అంటే ఈ ఫోన్స్ సామాన్యులు కూడా కొనుగోలు చేసే విధంగా ధరలు ఫైనల్ చేశారు.

# పండుగ సీజన్ సేల్స్‌లో జాగ్రత్త.. పెరుగుతున్న ఏఐ, డీప్‌ఫేక్ మోసాలు

దేశవ్యాప్తంగా పండుగ సీజన్ వేళ అన్ని ఈ-కామర్స్ కంపెనీ సేల్స్ నిర్వహిస్తున్నాయి. ఇందులో భారీ ఎత్తున ఆఫర్లను కూడా అందిస్తున్నాయి. దీన్ని అదునుగా తీసుకుని చాలామంది సైబర్ నేరగాళ్లు పండుగ సీజన్‌కు ఆన్‌లైన్‌లో కొనేవారిని సులభంగా మోసం చేస్తున్నారు. ఇందుకు ప్రధానంగా వారు ఏఐ, డీప్‌ఫేక్ లాంటి టెక్నాలజీ వాడుతున్నారు. దీపావళి పండుగ సీమీపిస్తున్న సమయంలో చాలామంది షాపింగ్ కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగిస్తున్నారు. దీంతో సైబర్ దాడులు కూడా పెరుగుతున్నాయి. దేశంలోని ఆన్‌లైన్ వినియోగదారులలో దాదాపు ముగ్గురిలో ఒకరు ఇలాంటి మోసాల బారిన పడుతున్నారని సైబర్ సెక్యూరిటీ కంపెనీ మెక్‌అఫీ తెలిపింది. మరో 37 శాతం మంది ఆర్థికపరమైన నష్టాలను ఎదుర్కొన్నట్టు చెప్పారని పేర్కొంది.ఈసారి పండుగ సీజన్‌కు స్కామర్ల మోసాలు పెరిగాయి. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ, మోసపూరిత ఘటనలు కూడా పెరుగుతున్నాయి. ఏఐ-ఆధారిత స్కామ్‌లు ఆన్‌లైన్ స్టోర్లను నిర్వహించేవారికి కొత్త సవాలుగా మారాయని మెక్‌అఫీ సీనియర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రతిమ్ ముఖర్జీ అన్నారు. దీన్ని అధిగమించేందుకు తరచూ వెబ్‌సైట్‌లను తనిఖీ చేయడం, డివైజ్‌లను సెక్యూర్‌గా ఉంచుకోవడం, అప్రమత్తంగా ఉండటం ద్వారా, సైబర్ దాడుల నుంచి బయటపడగలుగుతున్నామని ఆయన అన్నారు. కస్టమర్లు ఆన్‌లైన్‌లో ఎక్కువ కొనుగోళ్లు చేస్తున్న నేపథ్యంలో సైబర్ మోసగాళ్ళు డీప్‌ఫేక్ సెలబ్రిటీ ఎండార్స్‌మెంట్‌లు, ఫిషింగ్ మేసేజ్‌లు, స్కామ్ ఈ-మెయిల్‌లు, వన్-టైమ్ పాస్‌వర్డ్ (ఓటీపీ) సహా అధునాతన వ్యూహాలను ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా మొబైల్ ద్వారా ఆన్‌లైన్ షాపింగ్ పెరుగుతుండటం కూడా సైబర్ మోసాలకు కారణం. 77 శాతం మంది ఇప్పుడు స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా కొనుగోళ్లు చేస్తున్నారు. ముఖ్యంగా 25-44 సంవత్సరాల వయస్సు గల యువ కస్టమర్లు మొత్తం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లకు ప్రధాన కస్టమర్లుగా ఉన్నారు. గతేడాది కంటే 72 శాతం మంది ఏఐ-ఆధారిత స్కామ్‌ల గురించి ఎక్కువ ఆందోళన చెందుతున్నారు. దాదాపు 91 శాతం మందికి అనుమానాస్పద షాపింగ్ సంబంధిత మెసేజ్‌లు వచ్చాయి, వాటిలో నకిలీ 'గిఫ్ట్ కార్డ్ విన్నర్' పేరుతో (49 శాతం), 'లిమిటెడ్-టైమ్ ఆఫర్లు' (40 శాతం), 'రీఫండ్ నోటిఫికేషన్లు' (27 శాతం) ఉన్నాయి. సగటున, దేశంలోని ప్రజలు రోజుకు 12 స్కామ్ ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. సాధారణ మెసేజ్‌లు, ఫిషింగ్ ఈ-మెయిల్స్, మోసపూరిత సోషల్ మీడియా యాడ్స్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ముఖ్యంగా డీప్‌ఫేక్ సెలబ్రిటీ ఎండార్స్‌మెంట్‌లు, నకిలీ ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లు ఎక్కువ ఆందోళన కలిగిస్తున్నాయి, ఇవి నిజమైనవా కాదా అని తేల్చడం క్లిష్టంగా మారిందని మెక్‌అఫీ నివేదిక పేర్కొంది.




# భారత కుటుంబాల వద్ద 3.8 ట్రిలియన్ డాలర్ల బంగారం

భారతీయ కుటుంబాల ఆర్థిక శక్తికి బంగారం ఎంతటి కీలకమో ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ విడుదల చేసిన తాజా నివేదిక స్పష్టం చేసింది. దేశంలోని ఇళ్లలో ఉన్న పసిడి నిల్వల విలువ ఏకంగా 3.8 ట్రిలియన్ డాలర్లని, ఇది దేశ స్థూల జాతీయోత్పత్తిలో (జీడీపీ) 88.8 శాతానికి సమానమని ఈ నివేదిక అంచనా వేసింది. ప్రస్తుతం బంగారం ధరలు ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయికి చేరడంతో, కుటుంబాల సంపదపై ఇది సానుకూల ప్రభావం చూపుతోందని శుక్రవారం విడుదల చేసిన ఈ నివేదికలో పేర్కొంది.ప్రస్తుతం బంగారం ధరలు రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 4,056 డాలర్ల వద్ద ఉండగా, దేశీయంగా 10 గ్రాముల పసిడి ధర సుమారు రూ. 1,27,300 పలుకుతోంది. ఈ ఏడాది ఇప్పటివరకు డాలర్లలో బంగారం ధర 54.6 శాతం పెరగ్గా, రూపాయిలలో 61.8 శాతం పెరిగినట్లు నివేదిక వివరించింది.ప్రపంచంలో బంగారం వినియోగంలో చైనా (28%) మొదటి స్థానంలో ఉండగా, భారత్ (26%) రెండో స్థానంలో కొనసాగుతోంది. దేశంలో బంగారం డిమాండ్‌లో ఎక్కువ భాగం గృహ వినియోగం నుంచే వస్తోంది. అయితే, ఇటీవలి కాలంలో పెట్టుబడి మార్గాలు కూడా మారుతున్నాయి. భౌతిక బంగారం కాకుండా, ఈటీఎఫ్‌ల వంటి ఆర్థిక ఆస్తుల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని, గత 12 నెలల్లో ఈటీఎఫ్‌లలోకి 1.8 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయని నివేదిక తెలిపింది.మరోవైపు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా తన పసిడి నిల్వలను పెంచుకుంటోంది. 2024 నుంచి ఆర్బీఐ సుమారు 75 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీంతో ఆర్బీఐ వద్ద ఉన్న మొత్తం బంగారం నిల్వలు 880 టన్నులకు చేరాయి. ఇది దేశ మొత్తం విదేశీ మారక నిల్వల్లో 14 శాతానికి సమానం.దేశంలో స్థూల ఆర్థిక స్థిరత్వం కారణంగా బంగారం దిగుమతులు అదుపులోనే ఉన్నాయని మోర్గాన్ స్టాన్లీ విశ్లేషించింది. ద్రవ్యోల్బణం సగటున 5 శాతంగా ఉండటం, సానుకూల వడ్డీ రేట్లు కొనసాగడం వల్ల ప్రజలు భౌతిక ఆస్తులపై అధికంగా ఆధారపడటం లేదని పేర్కొంది. ప్రస్తుతం బంగారం దిగుమతులు జీడీపీలో 1-1.5 శాతం మధ్య ఉండగా, 2013 మే నెలలో ఇది రికార్డు స్థాయిలో 3.3 శాతంగా ఉండేది. ఈ స్థిరత్వం కరెంట్ ఖాతా లోటుపై ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడిందని నివేదిక ముగించింది.



# స్పోర్ట్స్

# గిల్ శతక జోరు, జడ్డూ వికెట్ల వేట.. రెండో టెస్టులో పట్టుబిగించిన భారత్

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భారత జట్టు చెలరేగిపోతోంది. తొలి టెస్టులో ఇన్నింగ్స్ విజయంతో వెస్టిండీస్‌కు షాకిచ్చిన టీమిండియా రెండో టెస్టులోనూ పట్టుబిగించింది. అరుణ్‌జైట్లీ స్టేడియంలో శుభ్‌మన్ గిల్ సెంచరీతో భారీ స్కోర్ అందిస్తే.. ఆ తర్వాత రవీంద్ర జడేజా వికెట్ల వేటతో విండీస్‌కు దడపుట్టించాడు. జడ్డూ విజృంభణతో పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన కరీబియన్ టీమ్.. రెండో రోజు ఆట ముగిసే సరికి 4 వికెట్ల నష్టానికి 140 రన్స్ చేసింది. ఇంకా 378 పరుగుల లోటుతో ఉంది పర్యాటక జట్టు. ఢిల్లీ టెస్టులోనూ భారత జట్టు జోరు చూపిస్తోంది. టాపార్డర్ మెరుపులతో భారీ స్కోర్ చేసిన టీమిండియా అనంతరం వెస్టిండీస్ భరతం పడుతోంది. తొలి ఇన్నింగ్స్‌ను శుభ్‌మన్ గిల్ సేన డిక్లేర్ చేశాక బ్యాటింగ్‌కు దిగిన పర్యాటక జట్టుకు ఓపెనర్లు శుభారంభం ఇవ్వలేకపోయారు. సిరాజ్, బుమ్రా బౌలింగ్‌లో వికెట్ కాపాడుకున్న జాన్ క్యాంప్‌బెల్ (10) స్పిన్నర్ జడేజా ఓవర్లో స్వీప్‌షాట్ ఆడి వికెట్ పారేసుకున్నాడు. సుదర్శన్ చక్కగా అందుకోవడంతో అతడు నిరాశగా పెవిలియన్ చేరాడు. తగ్‌నరైన్ చందర్‌పాల్(34), అలిక్ అథనజే (41)లు కాసేపు ప్రతిఘటించి విండీస్‌ను ఆదుకునేలా కనిపించారు. కానీ, జడ్డూ తన మ్యాజిక్ చూపించగా చందర్‌పాల్‌ను స్లిప్‌లో రాహుల్ చేతికి చిక్కాడు. దాంతో, రెండో వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యానికి తెరపడగా.. 87 పరుగులకే రెండో వికెట్ పడింది. క్రీజులో కుదురుకున్న అథనెజేను కుల్దీప్ ఔట్ చేయగా.. రోస్టన్ ఛేజ్(0)ను రిటర్న్ క్యాచ్‌తో జడ్డూ డగౌట్ చేర్చాడు. అంతే.. 107కే నాలుగు వికెట్లు పడడంతో మరోసారి ఆలౌట్ ప్రమాదంలో పడింది విండీస్. అయితే..రు షాయ్ హెూప్ (31 నాటౌట్), టెవిన్ ఇమ్లెచ్ (14 నాటౌట్) ఆచితూచి ఆడుతూ వికెట్ కాపాడుకున్నారు. దాంతో.. రెండో రోజు ఆట ముగిసే సరికి విండీస్ 4 వికెట్లు కోల్పోయి140 రన్స్ చేసింది. ఈ ఇద్దరిని మూడో రోజు త్వరగా వెనక్కి పంపితే తొలి సెషన్‌లోనే కరీబియన్ జట్టు కుప్పకూలడం ఖాయం.



### గిల్, జురెల్ దంచేయగా

తొలి రోజు ఓపెనర్లు కేఎల్ రాహుల్(38), యశస్వీ జైస్వాల్(175) శుభారంభంతో గట్టి పునాది వేయగా.. యశస్వీ శతకంతో రెచ్చిపోయాడు. మూడో స్థానంలో కుదురుకున్న సాయి సుదర్శన్ (87) అర్ధ శతకంతో చెలరేగడంతో మొదటి రోజే భారీ స్కోర్ చేసిన భారత్.. రెండో రోజు తొలి సెషన్ మొదలైన కాసేపటికే యశస్వీ వికెట్ కోల్పోయింది. మూడో డబుల్ సెంచరీ కొట్టాలనుకున్న యశస్వీ.. సారథి శుభ్‌మన్ గిల్(129 నాటౌట్)తో సమన్వయం లోపంలో రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత నితీశ్ కుమార్ రెడ్డి (43) జతగా తనదైన షాట్లతో అలరించిన గిల్ జట్టు స్కోర్ బోర్డును 400 దాటించాడు. నితీశ్ వెనుదిరిగాక.. ధ్రువ్ జురెల్(44)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. గ్రీవ్స్ ఓవర్ల సిక్సర్‌తో దూకుడు పెంచిన గిల్.. కెరీర్లో శతకం సాధించాడు. ఆ తర్వాత మరింత రెచ్చిపోయిన గిల్ సిక్స్, ఫోర్లతో విండీస్ బౌలర్లను వణికించాడు. అయితే.. రోస్టన్ ఛేజ్ ఓవర్లో జురెల్ బౌల్డ్ కావడంతో 518/5 వద్ద టీమిండియా ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.

## ఇదొక ఊహించని పరిణామం.. తప్పు అతడిదే: కుంబ్లే




టెస్టుల్లో ఇప్పటికే రెండు డబుల్ సెంచరీలు సాధించాడు టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ వెస్టిండీస్‌తో రెండో టెస్టు సందర్భంగా ముచ్చటగా మూడోది పూర్తి చేస్తాడనుకుంటే ఊహించని రీతిలో రనౌట్ అయ్యాడు. ఢిల్లీలో శనివారం నాటి రెండో రోజు ఆట సందర్భంగా.. అనవసరపు పరుగు కోసం యత్నించి జైసూ మూల్యం చెల్లించాడు. 175 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రనౌట్ అయి డబుల్ సెంచరీకి 25 పరుగుల దూరంలో నిలిచిపోయాడు. టీమిండియా తొలి ఇన్నింగ్స్ 92వ ఓవర్లో ఈ ఘటన జరిగింది. జేడన్ సీల్స్ బౌలింగ్‌లో బంతిని మిడాఫ్ దిశగా జైసూ బంతిని బాదగా.. అది నేరుగా ఫీల్డర్ దగ్గరకు వెళ్లింది. అయితే అప్పటికే పరుగు కోసం క్రీజు వీడిన జైస్వాల్.. మరో ఎండ్‌లో ఉన్న కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌కు పిలుపునిచ్చాడు. కానీ ఫీల్డర్ చేతికి బంతి చిక్కడంతో జాగ్రత్త పడ్డ గిల్ కాస్త ముందుకు కదిలినా మళ్లీ తన స్థానంలోకి వచ్చేశాడు. ఇంతలో జైసూ వెనక్కి పరిగెత్తగా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ నేపథ్యంలో జైసూ- గిల్ తీరుపై విమర్శలు వస్తుండగా.. టీమిండియా మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే మాత్రం గిల్‌కు మద్దతుగా నిలిచాడు. స్వీయ తప్పిదంతోనే జైస్వాల్ వికెట్ పారేసుకున్నాడని అభిప్రాయపడ్డాడు. "ఇదొక ఊహించని పరిణామం. జైస్వాల్ వంటి ప్రతిభావంతమైన ఆటగాడు ఇలా చేస్తాడని ఎవరైనా అనుకుంటారా?.. తన షాట్ బాగానే ఆడానని జైస్వాల్ భావించి ఉంటాడు. ఏదేమైనా పరుగుకోసం వెళ్లాలనేది జైస్వాల్ నిర్ణయం.

### తప్పంతా అతడిదే

ఇందులో నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న ఆటగాడి (గిల్) తప్పేమీ లేదు. ఎందుకంటే జైసూ మిడాఫ్ ఫీల్డర్‌కు నేరుగా బంతిని అందించినట్లయింది. ఆ సమయంలో పరుగుకు తీయడానికి అసలు అవకాశమే లేదు" అని స్టార్ స్పోర్ట్స్ షోలో కుంబ్లే పేర్కొన్నాడు. ఇదిలా ఉంటే.. రెండో రోజు ఐదు వికెట్ల నష్టానికి 518 పరుగుల వద్ద ఉన్న వేళ టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. గిల్ 196 బంతులు ఎదుర్కొని 16 ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో 129 పరుగులతో అజేయంగా నిలిచాడు.

## గిల్‌కు అప్పుడదే చెప్పాం.. కోచ్‌గా ఆ ఓటమిని ఎన్నటికీ మర్చిపోలేను



ఇంటర్నెట్ డెస్క్: భారత జట్టుకు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్‌లను అందించాడు. ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను డ్రాగా ముగించాడు. కానీ, కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తొలినాళ్లలో వరుసగా ఓటములను చవిచూశాడు. స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌ను కోల్పోవడాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని గౌతమ్ గంభీర్ తెలిపాడు. వెస్టిండీస్‌తో రెండో టెస్టు సందర్భంగా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రాతో గంభీర్ మాట్లాడాడు. ఆ వీడియోను విండీస్‌తో రెండో టెస్టు రెండో రోజు లంచ్ బ్రేక్ సమయంలో క్రీడా ఛానల్ ప్రసారం చేసింది. "ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుగా మారాలనుకుంటే.. కేవలం స్వదేశంలో గెలిస్తేనే సరిపోదు. విదేశాల్లోనూ సత్తా చాటడం అత్యంత ముఖ్యం. ఇప్పుడీ యువ జట్టు చూపించే తెగువ అదే. ఇంగ్లాండ్ జట్టు మనకు అత్యంత కఠినమైన సవాల్ విసిరే టీమ్. అక్కడికి పెద్దగా అనుభవం లేని జట్టుతో వెళ్లాం. అద్భుతమైన ప్రదర్శనతో తిరిగి వచ్చాం. ఇక్కడ కేవలం రిజల్ట్స్‌ను మాత్రమే చూడకూడదు. ఎలాంటి పోరాటం చేశామనేది అత్యంత కీలకం. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే కేవలం స్వదేశంలోనే గెలిస్తేనే సరిపోతుందని నేను భావించను. ఇక్కడే విజయాలు సాధిస్తే వరల్డ్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలవలేరు" అని గంభీర్ తెలిపాడు.

### మరిచిపోవడం కష్టమే..

"నా కోచింగ్ కెరీర్ ముగిసినా సరే.. జీవితాంతం న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను మరిచిపోలేను. ఇదే విషయాన్ని మా కుర్రాళ్లకూ చెప్పా. దానిని వదిలేసి ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. అలాగే గతాన్ని ఎప్పుడూ గుర్తుపెట్టుకోవాలి. అలా చేయకపోతే దేనినైనా తేలికగా తీసుకొనే అవకాశం ఉంటుంది. క్రీడల్లో ఇవన్నీ సహజమే. ప్రతి ఒక్కరూ ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనే ఉంటారు. నేను డ్రెస్సింగ్ రూమ్‌లో కూడా ఆటగాళ్లకు ఎప్పుడూ న్యూజిలాండ్ టెస్టు సిరీస్‌లో ఏం జరిగిందో చెబుతూ ఉంటా. ప్రత్యర్థికి ఏమాత్రం ఛాన్స్ ఇవ్వకూడదనేది నా భావన" అని గంభీర్ వ్యాఖ్యానించాడు.

### మద్దతు ఇస్తూనే ఉంటా

"యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు ఎప్పుడూ మద్దతుగా నిలుస్తా. అతడిని 25 ఏళ్ల వయసులోనే టెస్టు సారథిగా చేసినప్పుడు ఒకటే చెప్పాం. 'మేం నిన్ను లోతైన సముద్రంలోకి నెట్టాం. రెండే మార్గాలు ఉంటాయి. పైకి వచ్చి గొప్ప స్విమ్మర్ కావడమా? లేదా మునిగిపోవడమా? సారథిగా తొలి టెస్టు సిరీస్‌లోనే 750ం పరుగులు చేయడం కంటే ఆ ఒత్తిడిని తట్టుకొని జట్టును నడిపించిన తీరే నాకు నచ్చింది. అంతకంటే కఠినమైన టెస్టు సిరీస్‌ను తన జీవితంలో ఎదుర్కొని ఉండకపోవచ్చు. సారథిగా పదేళ్లు, 15 ఏళ్లు లేదా రెండేళ్లా అనేది పక్కన పెడితే.. ఇంగ్లాండ్‌తో రెండు నెలలను చాలా చక్కగా హ్యాండిల్ చేశాడు. ఓవల్ టెస్టు తర్వాత అతడితో మాట్లాడుతూ 'నువ్వు కఠినమైన టెస్టులో పాస్ అయ్యావు. ఇక నుంచి అంతా సులువుగానే మారిపోతుంది' అని చెప్పా.



# ఒకే నెలలో మూడు సినిమాలు

## కృతిశెట్టి మళ్లీ ట్రాక్‌పైకి వచ్చేనా?

తొలి సినిమాతోనే తెలుగులో గ్రాండ్ సక్సెస్ అందుకున్న భామల్లో ఒకరు కృతిశెట్టి. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. అద్భుతమైన నటనతో కుర్రకారు మనసు దోచేసిన కృతిశెట్టి ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు మాత్రం కృతిశెట్టికి నిరాశనే మిగిల్చాయని చెప్పాలి. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ వరుస ఫెయిల్యూర్స్ టాలీవుడ్‌లో కృతిశెట్టి ప్రయాణంపై ప్రభావం చూపించాయి. అయితే ఇక చేసేదేమి లేక తమిళంలో తన లక్‌ను పరీక్షించుకోవాలనుకున్నకృతిశెట్టి అక్కడ మూడు సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాపులర్ యాక్టర్లతో సినిమాలు చేసి.. షూటింగ్స్ పూర్తి చేసినా పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చాయి. తీవ్ర నిరాశలో ఉండిపోయిన కృతిశెట్టి అభిమానుల కోసం వరుసగా ఆ సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి. పై మూడు సినిమాలు ఒకేసారి ఒకే నెలలో విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు కూడా డిసెంబర్ నెలలోనే రిలీజ్ కాబోతుండటం విశేషం. కృతిశెట్టి కార్తీతో కలిసి నటిస్తున్న వా వాథియార్, ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్, రవిమోహన్ సినిమాలు డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. మరి చాలా కాలంగా సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న కృతిశెట్టికి ఈ డిసెంబర్ అయినా కలిసి రావాలని కోరుకుంటున్నారు అభిమానులు, ఫాలోవర్లు.



## ఫన్నీగా 'కె ర్యాంప్' ట్రైలర్

కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా జంటగా నటించిన సినిమా 'కె ర్యాంప్'. దీపావళి కానుకగా ఈ నెల 18న థియేటర్లలోకి మూవీ రానుంది. ఇప్పటికే ప్రమోషన్లలో టీమ్ బిజీగా ఉంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇది ఫన్నీగా ఉంటూనే ఆకట్టుకునేలా ఉంది. టీజర్ విడుదలైనప్పుడు లిప్ కిస్సులు, బూతుల గురించి కాస్త నెగిటివిటీ వచ్చింది. దీంతో ఈసారి ట్రైలర్?లో ఆ డోస్ తగ్గించినట్లే కనిపించారు. రెండు మూడు చోట్ల మాత్రం కిస్సులు, డబుల్ మీనింగ్ బూతులు వినిపించాయి. ట్రైలర్ బట్టి చూస్తే.. కుమార్ అనే కుర్రాడికి తండ్రి మాత్రమే ఉంటాడు. దీంతో అల్లరిచిల్లరగా తిరుగుతూ మందు తాగుతూ బతికేస్తుంటాడు. అయితే చదువుకునేందుకు కేరళలోని కొచ్చి వెళ్తాడు. అక్కడ ఓ అమ్మాయిని చూసి ఇష్టపడతాడు. ఇబ్బంది పెట్టి మరీ ఆమె తనని ప్రేమించేలా చేస్తాడు. కుమారే అనుకుంటే ఆమెకు సైకలాజికల్ ప్రాబమ్స్ ఉంటాయి. దీంతో తిక్కతిక్కగా ప్రవరిస్తుంది. చివరకు ఈ జంట ఒక్కటైందా లేదా అనేది స్టోరీలా అనిపిస్తుంది. చాన్నాళ్లుగా కిరణ్ అబ్బవరం సినిమాలు చేస్తున్నాడు. కానీ గతేడాది దీపావళికి రిలీజైన 'క' చిత్రం మాత్రమే హిట్ అయింది. ఈ ఏడాది మార్చిలో 'దిల్ రుబా' అనే మూవీతో వచ్చాడు. ఇది ఘోరంగా ఫ్లాప్ అయింది. దీంతో యూత్?ని టార్గెట్ చేసి 'కె ర్యాంప్' తీశాడు. మరి ఇది ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో చూడాలి? దీపావళికి దీనితో పాటు మిత్రమండలి, తెలుసు కదా, డ్యూడ్ సినిమాలు కూడా రిలీజ్ కాబోతున్నాయి.

## డార్క్ చాక్లెట్ మూవీ.. పెద్దలకు మాత్రమే



రీసెంట్ టైంలో సినిమాల్లో వైల్డ్‌నెస్ పేరిట బూతుల్ని, బూతు సన్నివేశాల్ని అక్కడక్కడ ఉపయోగిస్తున్నారు. కొన్నింటికి సెన్సార్ కత్తెర వేస్తున్నప్పటికీ మరికొన్నిసార్లు మాత్రం మూవీకి 'ఏ' సర్టిఫికెట్ లాంటివి తెచ్చుకుని రిలీజ్ చేస్తున్నారు. వీటిని యూత్ చూస్తారు. ఫ్యామిలీ అడియెన్స్ కాస్త దూరంగానే ఉంటారు. సరే ఇదంతా పక్కనబెడితే రానా నిర్మాతగా 'డార్క్ చాక్లెట్' అనే మూవీ త్వరలో రాబోతుంది. దీని టీజర్ ఇప్పుడు రిలీజ్ చేశారు. టీజర్ చూస్తుంటే.. యజ్ఞ అనే హీరో, ఓ ముగ్గురు వ్యక్తుల(ఓ మహిళ, ఇద్దరు పురుషులు) మధ్య జరిగే కథే ఈ సినిమా స్టోరీలా అనిపిస్తుంది. అయితే టీజర్ బూతు సన్నివేశాలేం లేవు గానీ బూతు మాటలు మాత్రం కాస్త గట్టిగానే వినిపించాయి. అయితే వీటిని టీజర్ కోసమే పెట్టారా? నిజంగా మూవీలోనూ ఉంచుతారా అనేది చూడాలి? అయితే హీరో రానా నిర్మాతగా ఈ తరహా మూవీ వస్తుందని అస్సలు ఊహించలేదు. '35' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న విశ్వదేవ్ ఇందులో హీరో కాగా బిందుమాధవి హీరోయిన్. మరో ఇద్దరు కూడా తెలుగు నటులే. 'కిడ్స్ పక్కకెళ్లి ఆడుకోండి' ,'పాన్ మసాలా మూవీ', 'జానర్ అడగొద్దు' లాంటి క్యాప్షన్స్ చూస్తుంటే కాస్త ఆసక్తికరంగానే అనిపిస్తుంది. అలానే రిలీజ్ ఎప్పుడనేది కూడా అక్టోబరు 31, నవంబరు 14, డిసెంబరు 5 అని మూడు తేదీలు ప్రకటించి, మనల్నే ఎంచుకోమన్నట్లు చూపించారు. శశాంక్ శ్రీ వాస్తవ్య దర్శకుడు కాగా వివేక్ సాగర్ సంగీతమందించాడు. చూస్తుంటే ఇది పెద్దల కోసం మాత్రమే తీసిన సినిమాలా అనిపిస్తుంది.






## నేషనల్ క్రష్‌గా రష్మిక ఔట్.. ఇంటర్నేషనల్ క్రష్ గా మరో కన్నడ బ్యూటీ..!

కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చిన మరో స్టార్ హీరోయిన్ ఇప్పుడు తన హవా చాటుతుంది. 'సప్త సాగరదాచె ఎల్లో' సినిమాతో పరిచయమై, 'కాంతార ఛాప్టర్ 1'లో కనకవతి పాత్రలో నటించిన రుక్మిణి వసంత్ ఇప్పుడు నేషనల్ స్థాయిని దాటి ఇంటర్నేషనల్ క్రష్‌గా మారిపోయారు. 'కాంతార ఛాప్టర్ 1' బ్లాక్‌బస్టర్ విజయంతో ఆమె పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. హొంబాలే ఫిల్మ్స్ నిర్మించిన కాంతార చాప్టర్ 1 చిత్రం విడుదలైన వారం రోజుల్లోనే రూ. 500 కోట్లకు పైగా వసూలు చేసి సంచలనం సృష్టించింది. కన్నడ సినిమా రంగంలో ఇదొక అరుదైన రికార్డు. అద్భుతమైన కథ, దృశ్యకావ్యం లాంటి విజువల్స్‌తో పాటు, రుక్మిణి వసంత్ నటనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటి వరకు 'నేషనల్ క్రష్'గా రష్మిక మందన్న పేరు వినిపిస్తుండగా, ఇప్పుడు ఆ స్థానం రుక్మిణికి చెందిందని నెటిజన్లు భావిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇక ఆమెను కర్ణాటక క్రష్, కన్నడ క్రష్, ఇంటర్నేషనల్ క్రష్ అంటూ పిలుస్తున్నారు. రష్మిక మందన్నపై ఇటీవల కన్నడ ప్రేక్షకుల్లో కొంత వ్యతిరేకత నెలకొన్న సంగతి తెలిసిందే. అదే సమయంలో రుక్మిణి వసంత్ 'కాంతార 2' విజయంతో వెలుగులోకి రాగా ఆమెను రష్మికకు బదులుగా ప్రొజెక్ట్ చేస్తున్నారు. ఇక రష్మిక, విజయ్ దేవరకొండ ఎంగేజ్‌మెంట్ చేసుకోబోతున్నారన్న వార్తల నడుమ, ఆమె వెనుకబడతుందన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి. ప్రస్తుతం రుక్మిణి వసంత్ తమిళ, కన్నడ సినిమాలతో బిజీగా ఉన్నారు. త్వరలోనే తెలుగులోనూ ఎంట్రీ ఇవ్వనున్నట్టు సమాచారం. 'కాంతార 2 ' విజయంతో ఆమె కెరీర్‌లో కొత్త అధ్యాయం మొదలైందనడంలో సందేహమే లేదు. ఇక రష్మిక మందన్న స్థాయిని రుక్మిణి వసంత్ చేరతారా? లేక ఈ క్రేజ్ తాత్కాలికమా? అన్నది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. కాగా రష్మిక మందన్నా క్రేజ్ ఇప్పుడు ఏమి తగ్గలేదు. ఆమెకి వరుస ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. చేసిన ప్రతి సినిమా కూడా మంచి విజయం సాధిస్తూనే ఉంది. మరి రష్మిక, రుక్మిణి ఫైట్‌లో గెలుపెవరిదో చూడాలి.

## పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తున్న అరి

'పేపర్ బాయ్' లాంటి సున్నితమైన ప్రేమ కథతో అందరినీ మెప్పించిన దర్శకుడు 'అరి' అంటూ ఈ వారం ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. నిన్న (అక్టోబర్ 10) విడుదలైన ఈ చిత్రానికి మంచి స్పందన లభిస్తోంది. మీడియా నుంచి సోషల్ మీడియా వరకు ఆడియెన్స్ నుంచి మౌత్ టాక్ ఇలా అన్నీ కూడా పాజిటివ్‌గానే ఉన్నాయి. ఈ వారం వచ్చిన చిత్రాలన్నింట్లోనూ అరి కాస్త ముందు వరుసలో ఉందని చెప్పుకోవచ్చు. అరికి మంచి ప్రశంసలు లభించడం, ఆదరణ దక్కుతుండటంతో టీంలో కొత్త ఉత్తేజం వచ్చినట్టుగా కనిపిస్తోంది. ఇక 'అరి' సక్సెస్ సాధించడంతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం దర్శకుడు జయశంకర్‌ను అభినందించారు. ఏడేళ్ల శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కిందని కొనియాడారు. అరి విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. ప్రస్తుతం అరి చిత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల్ని ఆకట్టుకుంటోంది. ఇక అరి చిత్రంలోని కథ, కథనం, ఇచ్చిన సందేశం ఆడియెన్స్‌ను మెప్పిస్తోంది. 'అరి' చిత్రానికి అనూప్ రూబెన్ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విజువల్స్ పరంగానూ మంచి పేరు వచ్చింది. మొత్తానికి అరితో దర్శకుడు జయశంకర్ ద్వితీయ విఘ్నం దాటినట్టుగా చెప్పుకోవచ్చు. అరి సినిమాలోని మాటలు, పాటలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ ఓ ట్రాన్స్ లో డైరెక్టర్ జయశంకర్ సీన్ టు సీన్ తీసుకుంటూ వెళ్ళిపోయారని చూసిన ఆడియెన్స్ మెచ్చుకుంటున్నారు. ఈ చిత్రంలో వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ పాత్రలకు అందరూ కనెక్ట్ అవుతున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.